

# వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

-మున్నేరులో అమ్మవారికి నిమజ్జనాలు

9వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 14, అక్టోబర్ 2024 16 పేజీలు



# డీఎస్పీ, సీఐ, ఎస్సైలు నన్ను.. వేధించారు

కులం పేరుతో దూషిస్తూ.. అవహేళన చేశారు

21 రోజులు నరకం చూశాను

చేయని తప్పును నాపై మోపి నన్ను అబాసుపాలు చేశారు

వేధింపులు తట్టుకోలేకనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను

చికిత్స పొందుతూ గిరిజన సాగర్ కానిస్టేబుల్ మృతి

జిల్లా పోలీస్ శాఖలో వరుస ఆత్మహత్యలు..

ఉన్నతాధికారుల వేధింపులే కారణమా..?

సోషల్ మీడియాలో వైరల్ అయిన సూసైడ్ వీడియో ..

ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

## నా భార్యా పిల్లలకు న్యాయం చేయండి

కొత్తగూడెం, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:

"అయ్యా... నేను ఏం తప్పు చేయలేదు.. నాకు సంబంధం లేని విషయంలో నన్ను ఇరికించారు... ఉన్నతాధికారుల వేధింపులు తట్టుకోలేక పోయాను. నా ఓపిక నశించింది... నాకు జీవితంపైనే విరక్తి పుట్టింది... పోలీస్‌శాఖలో సిబ్బందిని మరీ ఇంత నీచంగా చూస్తారా అని నా మనస్సు విరిగిపోయింది... నేను చేయని తప్పుకు నన్ను బలి చేశారు... అందరిలో అబాసుపాలు చేశారు... నన్ను సస్పెండ్ చేశారు... ఇంకా మనోవేదనకు గురయ్యాను... పరువు పోయిన తర్వాత నేనెందుకు ఉండాలని నిర్ణయించుకున్నాను... నా భార్యాపిల్లలకు న్యాయం చేయండి... నాపైనే ఆధారపడిన నా తల్లిదండ్రులకు న్యాయం చేయండి... నా మరణంతోనైనా ఉన్నతాధికారులు మారాలి..." ఇవి చివరిసారిగా కానిస్టేబుల్ ఇచ్చిన మరణ వాంగ్మూలం.. ఈ మాటలు విన్న వారంతా కన్నీటి పర్యంత మవుతున్నారు. అందరినీ బెదిరించి ఎక్కడ తప్పు జరిగినా వెంటనే అక్కడికి వెళ్లి ఇరు వర్గాలను సర్ది చెప్పడం. లాఠీ పట్టుకొని వారిని క్రమశిక్షణలో పెట్టడం

2వ పేజీలో...



# సింగరేణి బాధితులకు.. న్యాయం చేస్తాం

2 లో..

నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్లు బ్లాక్ లిస్ట్‌లోకే

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ఉపముఖ్యమంత్రి చేతులమీదుగా

రూ.25కోట్ల విలువైన ఆర్‌అండ్ఆర్ పనులు

సత్తుపల్లి బ్లాస్టింగ్ బాధిత ప్రాంతాల సందర్శన

సత్తుపల్లి-ప్రభాతవార్త

కిష్టారం ఓపెన్‌కాస్ట్ గనివల్ల సర్వస్వం కోల్పోయిన జగన్నాథపురం గ్రామ గిరిజనులకు మండలంలోని చెరుకుపల్లి సమీపంలో 18ఎకరాల విస్తీర్ణంలో రూ. 25కోట్ల అంచనాలతో సింగరేణి సంస్థ 165మందికి సకల సౌకర్యాలతో నిర్మించిన ఇళ్ళు-బడి-గుడి-చర్చి-కమ్యూనిటీహాల్ తదితర పనులను సత్తుపల్లి ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సింగరేణి సిఎండి బలరాంనాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దసరా పర్వదినాన ప్రారంభించారు. ఓపెన్‌కాస్ట్ కోసం

# కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి కసరత్తు

వ్యవసాయానికి రూ.73వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ

పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో డిప్యూటి సిఎం మల్లు భటి విక్రమార్క

పామాయిల్ సాగుకు పుట్టినిల్లు అశ్వారావుపేట: తుమ్మల

టన్ను పామాయిల్ ధర రూ.20వేలు ఉండేలా దృష్టి

వివరాలు 8 లో..





# చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం

ఇద్దరు మృతి

3 లో..

కరకగూడెం,ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని మద్దెలగూడెం డబుల్ బెడ్‌రూమ్స్ సమీపంలో మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని ఇద్దరు మృతి చెందారు.

# డీఎస్పీ, సీఐ, ఎస్సైలు నన్ను.. వేధించారు

**(మొదటి పేజీ తరువాయి..)**

కోసం కఠినంగా వ్యవహరించే పోలీస్ శాఖలో కూడా కిందిస్థాయి సిబ్బందిపై వేదింపులు జరుగుతున్నాయనే విషయం ఈ మధ్యనే వెలుగు చూస్తున్నాయి. ఇది విన్న జిల్లా ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. కిందిస్థాయి సిబ్బందిని ఉన్నతాధికారులు నీచంగా చూడటం, వారు చెప్పిన మాటలు వినకపోతే కక్ష కట్టుకొని మరీ బెదిరించి తమ దారిలోకి తీసుకురావడం, మనసు చంపుకొని అన్ని భరించి తలవంచుకొని పనిచేసినా కానీ గుర్తింపు ఇవ్వడం లేదు. సిబ్బందిని కులం పేరుతో, వారి బ్యాక్‌గ్రౌండ్ పేరుతో దూషించి వారిని వేదించడంతో వెరసి ఆత్మహత్యలకు కారణమవుతున్నాయి...

**– జిల్లా పోలీస్ శాఖలో వరుస ఆత్మహత్యలు..**

జిల్లాలో పోలీస్‌శాఖకు ఏం జరిగింది.. అసలు పోలీస్‌శాఖలో ఎందుకు వరుస ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వరుసగా ఎనిమిది నెలల్లో ఐదుగురు సిబ్బంది ఆత్మహత్యకు పాల్పడటం వెనుక అసలు వాస్తవాలు ఏంటో ఇంకా బయట పడలేదు. ఈ వరుస ఘటనల్లో బలైన వారంతా తమ మరణ వాంగ్మూలాలను ఇచ్చి మరి తమకు ఎవరు వేదించారో, ఎవరు ఇబ్బందులకు గురి చేశారో అన్ని విషయాలను తెలియజేసినా కానీ సదరు అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏ తప్పు చేసినా చేయకపోయినా ఎందుకు వారిని దోషులుగా చూపిస్తున్నారు. ఉన్నతాధికారులు తప్పులు చేసి అవి కప్పి పుచ్చుకునేందుకు సిబ్బందిపై నేరం మోపి వారిని బాధ్యులను చేయడం వల్లనేఇలా జరుగుతున్నాయా అంటూ పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన కానిస్టేబుల్ తాను అప్పుల బాధ తట్టుకోలేక, కుటుంబ పరిస్థితులు బాగా లేదని చెప్తూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే పోలీస్‌శాఖలో పనిచేసే ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడం వల్లనా, లేదా వారికి రావాల్సినవి బెనిఫిట్స్ ఇవ్వకపోవడం లేదా, ప్రస్తుతం పెరిగిన ధరలకు వారికి వచ్చే వేతనాలు సరిపోకపోవడం వల్లనో ఏమో కానీ కిందిస్థాయి సిబ్బంది మాత్రం చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఇటీవలో ఓ ఎస్సై కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. తాను ఆత్మహత్య చేసుకోవడానికి ఉన్నతాధికారులే కారణమంటూ చెప్పారు. అయితే ఈ ఘటనలో కూడా కూలం పేరుతో దూషించడం, తనను అవహేళన చేయడం, సీఐతో పాటు నలుగురు కానిస్టేబుళ్లు తనను ఇబ్బందులకు గురి చేశారని ఎస్సై స్థాయి అధికారి ఆత్మహత్యకు పాల్పడటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే అదే తరహాలో తాజాగా శనివారం నాడు బూర్గంపాడులో పనిచేసిన కానిస్టేబుల్ భూక్యా సాగర్ నాయక్ ఉన్నతాధికారుల వేదింపులు తట్టుకోలేకనే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు వాంగ్మూలం ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఈ వరుస ఘటనలపై చర్యలు తీసుకోకపోతే, అసలు వాస్తవాలు నిగ్గు తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే ఇంకా మరిన్ని ఘటనలు వెలుగుచూసే ప్రమాదం ఉంటుందని పలువురు చెప్తున్నారు.,

**– డీఎస్పీ, సీఐ, ఎస్సైలు నన్ను టార్చర్ చేశారు...**

చివరి సారిగా బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న భూక్యా సాగర్ నాయక్ తన మరణ వాంగ్మూలంలో చెప్పిన నిజాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. తాను చేయని తప్పుకు గంజాయి కేసులో ఇరికించి తనను అబాసుపాలు చేశారు. డీఎస్పీ, పీపీఎస్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు సంతోష్, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, మణుగూరులో బీఆర్ఎస్ ముఖ్య అనుచరుడు గోనె నానిలు టార్చర్ చేశారు. నవ్వుతున్నారు. ఎలా పడితే అలా మాట్లాడుతూ అవహేళన చేస్తున్నారు. 21 రోజులు నరకం అనుభవించాను. చాలా చిన్నచూపు చూస్తున్నారు. డీఎస్పీ, సీఐలు, రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఎస్సైలు నన్ను ఇబ్బందులకు గురి చేశారు. ఈ నెలలో బూర్గంపాడు నుంచి బయ్యారంలో ఎస్సై రాజ్‌కుమార్ వద్దకు పోలీస్ స్టేషన్‌కు పంపించి రెండు రోజులు డ్యూటీ చేయించారు. మూడో రోజు టీ తాగుతుంటే నన్ను వచ్చి గంజాయి కేసులో ముద్దాయి నీ పేరు చెప్పాడు. నీకు సంబంధం ఉందంటా పదా అని తీసుకెళ్లారు. ఎవరైతే వ్యక్తి నింధితుడి ఉన్నాడో అతను ఇచ్చిన అమౌంట్ ఫోన్‌పేలో లేదు, ఇచ్చింది లేదు, వచ్చింది లేదు., ఫోన్ మాట్లాడటం వల్లనే ఇలా చేశారు. డీఎస్పీ నన్ను డబ్బులు కట్టమన్నారు. అందరూ కలిసి నన్ను టార్చర్ చేశారు. కులం పేరుతో దూషించారు. నన్ను చంపేస్తామని బెదిరించారు. ఇంటి పక్కన వాళ్లకు కూడా చెప్పి నా పరువు తీశారు. వారి టార్చర్ తట్టుకోలేకనే మందు తాగాను. నాకు న్యాయం చేయండి. మీకు దండం పెడతా. నా భార్య పిల్లలు, తల్లిదండ్రులకు న్యాయం చేయండి. ఇదే నా చివరి కోరిక. సీఎం రేవంత్ అన్నా.. మీకు ఓట్లు వేసి గెలిపించాం. మేమంతా కాంగ్రెస్ వాళ్లమే. అన్ని ఓట్లు మీకే వేశాం. అన్ని ఎంక్వైరీ చేయించండి సార్. నాకు న్యాయం చేయండి. నేను అబ్బద్ధం చెప్పడం లేదు. విచారణలో అన్ని బయట పడతాయి అంటూ చివరి సారిగా చెప్పాడు. అయితే గతంలో బూర్గంపాడులో పనిచేసిన ఎస్సై రాజ్‌కుమార్ బదిలీ అయిన బయ్యారం పోలీస్ స్టేషన్‌కు కానిస్టేబుల్‌ను ఎందుకు పంపించారు.? అక్కడ పోస్టింగ్ ఎందుకు ఇచ్చారు. బూర్గంపాడులో పనిచేసిన ఎస్సై రాజ్‌కుమార్‌ను బయ్యారం బదిలీ చేయగా. కానిస్టేబుల్‌ని బూర్గంపాడులో సస్పెండ్ చేసి మరలా రాజ్‌కుమార్ ఎస్సై వద్దకు ఎందుకు పంపించారు... అక్కడ విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యకు పాల్పడటానికి కారణాలు ఏమిటి.. అసలు అక్కడ ఏం జరిగింది అనే కోణాల్లో విచారణ చేస్తే అసలు విషయాలు బయటపడే అవకాశాలు కూడా లేకపోలేదు.

**– సోషల్ మీడియాలో వైరల్ అయిన సూసైడ్ వీడియో..**

తన చావుకు కారణం డీఎస్పీ, సీఐ, ఎస్సైలే కారణం.. తనను వేదింపులకు గురి టార్చర్ చేయడం వల్లనే తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు కానిస్టేబుల్ భూక్యా సాగర్ నాయక్ తాను ఆత్మహత్య చేసుకుంటున్న సమయంలో తీసిన వీడియోతో పాటు చివరి క్షణాల్లో తాను ఇచ్చిన వాంగ్మూలం వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. కానిస్టేబుల్ మృతికి పలువురు ఎస్సైలు పేర్లు సూసైడ్ వీడియోలో వెల్లడి చేయడంతో జిల్లా పోలీస్‌శాఖలో ఏం జరుగుతుందో, అసలు ఎందుకు ఇలా సిబ్బంది సూసైడ్ చేసుకుంటున్నారు... వరుస ఘటనల వెనుక కారణాలు ఏంటి.. ఎందుకు ఖాకీ శాఖలో జరుగుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ వీడియోలు చూసిన వారంతా అధికారుల తీరుపై మండిపడుతున్నారు., సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ముట్టడించనున్నట్లు తెలుస్తోంది. కానిస్టేబుల్ ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో గిరిజన ఉద్యోగులపై దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ ముట్టడి కార్యక్రమం జరగనున్నట్లు తెలుస్తోంది.

**– ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు...**

మనస్థాపానికి చెంది పురుగుమందు తాగి కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్య చేసుకున్న ఘటనలో మృతుడి తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు ఖమ్మం జిల్లా ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో నలుగురిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఏన్కూరుకు చెందిన భూక్యా సాగర్ ఉద్యోగరీత్యా బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గంజాయి కేసులో నింధితుడిగా ముద్ర వేసి అన్యాయంగా తనను కేసులో ఇరికించారని మనస్తాపానికి గురై కానిస్టేబుల్ సాగర్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనను పురుగుమందు తాగేందుకు ప్రేరేపించిన సెల్ఫ్ వీడియో ఆధారంగా ఎస్సైలు సంతోష్, రాజ్‌కుమార్‌తో పాటు సీసీఎస్ సీఐ సత్యనారాయణతో పాటు నానిలపై కేసు నమోదు చేసినట్లు ఏన్కూరు ఎస్సై తెలిపారు.

# సింగరేణి బాధితులకు న్యాయం చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి..)**

త్యాగం చేసి, అన్నీవదలుకుని గ్రామంనుంచి తరలివెళ్ళిన వారికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ఒక్కొక్కరికి 2కుంటల స్థలంతో పాటు ఇంటినిర్మాణానికి రూ.7.75లక్షల చొప్పున సింగరేణి సమకూర్చడంతో, ఇళ్ళు నిర్మించుకున్నారు. ఇట్టి నిర్మాణాల తీరును డిప్యూటి సిఎం భట్టి, సిఎండి బలరాంనాయక్, ఎంఎల్ఎ రాగమయి లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపెన్‌కాస్ట్ ప్రభావంమూలంగా, బాంబ్‌బ్లాస్టింగ్స్ వల్ల సత్తుపల్లి లోని ఎన్‌టిఆర్‌నగర్, కిష్టారం, రేజర్ల, వెంగళరావునగర్ కాలనీల్లో దెబ్బతింటు న్నాయని, ఇళ్ళపరిస్థితులను భట్టి దృష్టికి తీసుకువెళ్లడంతో, వెంగళరావునగర్ బాధితులను ఎంఎల్ఎ, సిఎండిలతో కలిసి భట్టి పరిశీలించారు. ఈ ఇళ్ళ పక్కనే జెవిఆర్ ఓసి ఉండటంవల్ల గత పదేళ్ళకుపైగా బాంబ్‌బ్లాస్టింగ్స్ వల్ల ఇళ్ళు దెబ్బతినడంతో, నానా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డిసిఎం భట్టి మాట్లాడుతూ, బొగ్గుకోసం గనుల్లో వాడుతున్న బాంబుల వల్ల దెబ్బతిన్న ఇళ్ళవాళ్ళందరికీ న్యాయం చేస్తామన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలను ఆదుకోవాలని గతంలో సింగరేణి వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి వల్ల ఇబ్బందులు పడుతున్నామని, ఎంఎల్ఎ రాగమయి తన దృష్టికి తీసుకువచ్చారని, భట్టి వివరించారు. తాను ఈ బాధలన్నీ ఈరోజున స్వయంగా చూసి నొచ్చుకున్నానన్నారు. మళ్ళీ సింగరేణి వారికి ఇప్పుడే ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తున్నానని చెప్పారు.

**కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టండి :**

సింగరేణిలో పనులు చేసి అసంతృప్తిగా వదిలేసిన వారిని నాణ్యతలేని పనులు చేసిన కాంట్రాక్టర్లను, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని అవసరమైతే అరెస్ట్‌లకు కూడా సిద్ధపడాలని భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యానికి సూచించారు. ఆర్‌ఓ ప్లాంట్ నిర్మించి, పట్టించుకోని వారిపైనా క్రమశిక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి పనులు ప్రారంభించి వస్తున్న భట్టిని మార్గమధ్యంలో కిష్టారం గ్రామంలో టిప్పర్‌అండ్‌లారీ ఓనర్స్ అసొసియేషన్ అధ్యక్షుడు రావి నాగేశ్వరరావు బృందం ఆపి, తమ లారీలకు బొగ్గు లోడింగ్ సౌకర్యం కల్పించాలని వినతి పత్రం ఇచ్చారు. సింగరేణి వారికి చెప్పి తగిన న్యాయం చేస్తానని భట్టి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్ఎ రాందాస్‌నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టాదయానంద్ విజయ్‌కుమార్, ఎఎంసి ఛైర్మెన్ దోమా ఆనంద్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ళ అప్పారావు, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ తోట సుజనారాణి, ఎజిఎం సివిల్ రామకృష్ణ, ఎస్‌సి సివిల్ రవికుమార్, ప్రాజెక్ట్ అధికారులు ఎంవి నరసింహారావు, ప్రహ్లాద్, అధికారులు అనధికారులు ఇందులో పాల్గొన్నారు.

## భగవాన్‌దాస్‌కు నివాళ్ళర్పించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-బాలసముద్రం: బిఆర్ఎస్ భగవాన్‌దాస్‌కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఘన నివాళి అర్పించారు. దివంగత ఆర్ఎస్ఎస్ భగవాన్‌దాస్ వర్ధంతి సందర్భంగా హన్మకొండ అశోక జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి ఘన నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, స్టేట్ ఫైనాన్స్ కమీషనర్ చైరమన్ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట శాసన సభ్యుడు కేఆర్ నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, బిఆర్ లెనిన్, ఎంపి ఆనంద్ పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త– బాలసముద్రం:



చారిత్రిక వేయి స్థంబాల దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముగింపు రోజున వేయి స్థంబాల దేవాలయంలోని అమ్మవారి నిమజ్జనోత్సవం సందర్భంగా నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి– నీలిమారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.గోదా విష్ణు వర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేటలో రావణసురవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పాలకవర్గంతో పాటు అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబందించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమ లాగనే సోరకాయను బలిచ్చి, జమ్మిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడి నుండి అంగడి మైదానానికి చేరుకొని రావణాసురునికి మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ రావణసురునికి నిప్పంటించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జోనా, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డిలతో పాటు సిఐ రమణమూర్తి, ఎస్ఐలు, పట్టణ ప్రముఖులు పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

**–జమ్మిపూజను నిర్వహించిన గంగపుత్రులు....**

దసరా ఉత్సవాలలో భాగంగా వంశ పారంపర్య ఆచారంగా పట్టణంలో గంగపుత్ర సంఘం(బెస్తకులం) వారు ఘనంగా జమ్మిపూజను నిర్వహించారు. కొన్నేండ్ల నుండి వంశపారంపర్యంగా పూజకు మొదటగా జమ్మిచెట్టును తీసుకొచ్చే బాధ్యత గంగపుత్రులకు దక్కింది. పూజలు చేసిన అనంతరం గంగపుత్ర సంఘం బాధ్యులు మేళ తాళాలతో డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టును అంగడి మైదానానికి తీసుకుపోయి అయ్యాగార్లచే శమీ పూజ నిర్వహించి ఆకులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుంటి సంజీవ, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, జినుకల నరేందర్, మేరుగు సత్యనారాయణ, జీజుల సాగర్, ఎదురబోయిన శ్రీనివాస్, ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు నిమ్మకాయల హారం

చిట్యాల, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)



మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత గ్రామ గ్రామాన కొలువుతీరి భక్తులకు దర్శనమిస్తుంది. ఉత్సవాలలో భాగంగా మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస మందిరంలోని దుర్గామాతను బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గుండు నగేష్, డ్రీమ్స్ తిరుపతి, యూత్ నాయకులు కైదిక రాజు పటేల్, చిన్నాల సాయి కృష్ణ, మాచర్ల దయా గౌడ్, మార్మెల్ల సమ్మిరెడ్డిలు దర్శించుకుని, 108 నిమ్మకాయలతో తయారుచేసిన హారాన్ని దుర్గామాతకు సమర్పించారు. కార్యక్రమంలో కువ్వటి కర్నాజి, మురహరి ప్రవీణ్, ఎన్నిబ వంశీ, తొట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

గణపురం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)



మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న దుర్గామాత శనివారం రాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పురవీధుల్లో ఆనందోత్సవాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా అర్చకులు వినయ్ దుర్గామాత మండపాల వద్ద శాస్త్రోక్తంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించారు. శనివారంతో శరన్నవరాత్రులు ముగియడంతో భక్తులు గణపసముద్రం సరస్సులో నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# వైభవంగా అమ్మవారి శోభయాత్ర

వైరా, అక్టోబర్13,(ప్రభాతవార్త):



వైరా కోదండ రామాలయం షిరిడి సాయి మందిరంలో 9 రోజులు పాటు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ ఆదిత్య ఆధ్వర్యంలో విశేష పూజలు అందుకున్న దుర్గాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చి గంగమనమ ఒడికి సాగనంపారు. శోభయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు హారతులు ఇచ్చి అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక వాహనంలో అమ్మవారిని ప్రతిమను ఉంచారు. దారి పొడవునా భక్తి పాటలతో మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి లయబద్ధంగా నృత్యాలు చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. దీంతో వైరా పురవీధుల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తి భావం వెలివేరిసింది. జై మాత నినాదంతో పట్టణ రోడ్లన్నీ మారుమ్రోగాయి. శోభయాత్రలో ఆలయ చైర్మన్‌లు మిట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొడపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శోభయాత్ర అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ శోభయాత్రలో మందిర కోశాధికారి లగడపాటి బోస్, సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, తల్లపురెడ్డి గోపాల్‌రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, మాదినేని కిషోర్, మాదినేని దుర్గాప్రసాద్, స్వామి, రంగా సత్యనారాయణ స్వామి, రాయల అన్నపూర్ణ, రాయల జగదీష్, రంగా ఝాన్సి, లోక రమాదేవి, రంగా వాసవి, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ములకలపల్లి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):



మద్యానికి బానిసై క్షణికావేశంలో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండలంలోని జరిగిది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీస్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామానికి చెందిన ఊకే వెంకట కృష్ణ(34)కు ఆరేళ్ళ క్రితం వివాహం జరగ్గా వారికి ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే గత కొంత కాలంగా వెంకటకృష్ణ మద్యానికి బానిసై ఇంటికి మద్యం త్రాగివచ్చేవాడని ఈక్రమంలో కుటుంబీకులు మద్యం త్రాగద్దని చెప్పేవారు. కాని అతనిలో మార్పురాలేదని ఈ క్రమంలో 12వ తేదీ శనివారం వెంకటకృష్ణ విపరీతంగా త్రాగి రాగా అతని భార్య ఝాన్సీ మనకు వ్యవసాయ పనులు చాలా ఉన్నాయి. ఎందుకు త్రాగుతున్నావు, ఆరోగ్యం పాడౌతుందని మందలించడంతో అతను ఏమీ మాట్లాకుండా భోజనం చేసిన అనంతరం ఇంటినుండి బయటకు వెళ్ళిపోయాడు. అలా వెళ్ళిన వ్యక్తి ఆదివారం ఉదయం సుమారు 6గంటల సమయంలో ఓ పత్తి చేనులో గల మామిడిచెట్టుకు టవల్‌తో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. మృతుడి తండ్రి ఎర్రప్ప ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోటార్ సైకిల్ ఫల్టీ: ఒకరు మృతి

కామేపల్లి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):



మోటార్ సైకిల్ అదుపు తప్పి ఫల్టీకొట్టడంతో ఒకరు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం తాళ్లగూడెం వద్ద చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు హెడ్ కానిస్టేబుల్ జడల రవి కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఖమ్మం ప్రైవేట్ స్కూల్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న గోకినేపల్లి శ్రీనివాసరావు (43) సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ దేవాలయం వద్ద జాతరకు వచ్చి తిరిగి మోటార్ సైకిల్ పై ఇంటికి వెళ్లుతుండగా అదుపు తప్పి ఫల్టీ కొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య సరిత స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టు మార్టమ్ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రవి తెలిపారు.

# దేవమాత ఆలయంలో హుండీ చోరీ





ఎర్రుపాలెం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో దిగిరి పుణ్యక్షేత్రమైన దేవమాత ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని హుండీని పగులగొట్టి కానుకలను చోరీ చేశారు. హుండీని గ్రామసమీపంలోని పొలాల్లో వదిలేసి వెళ్లారు. ఆదివారం ఆలయానికి వచ్చిన భక్తులు చూసి పాదర్‌కు సమాచారం ఇచ్చారు. ఈమేరకు చర్చి పాదర్ తలపనేని అంతోని పోలీసులకు పిర్యాదు చేశారు.

# మండలంలో ఘనంగా దసరా వేడుకలు

గణపురం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)

మండల వ్యాప్తంగా దసరా వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామదేవతల వద్ద కుల పెద్దలు సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. అనంతరం సీత రామచంద్రస్వామి లక్ష్మణుల ఉత్సవమూర్తులతో భారీ ఊరేగింపుగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళకు చేరుకొని జమ్మిచెట్టు వద్ద వేద పండితులు గోవర్దన శ్రీనివాసచార్యులు, కోటగుళ్ళు అర్చకులు జూలపల్లి నాగరాజులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## నేషనల్ హైవేపై కార్ బోల్తా అక్కడికక్కడే ఒకరు మృతి

**బాధితులంతా ఖమ్మం పట్టణానికి చెందిన ఒక కుటుంబ సభ్యులు**





కూసుమంచి, అక్టోబర్ 13, (ప్రభాతవార్త) :

హైదరాబాద్ సూర్యాపేట నేషనల్ హైవేపై కార్ బోల్తా పడి ఒకరు అక్కడికక్కడే మృతి చెంది, ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఖమ్మం కస్బాబజారుకు చెందిన ఎంఏ మహమ్మద్ బంధువుల వివాహానికి కుటుంబ సభ్యులతో కలిసి 12వ తేది శనివారం హైదరాబాద్ వెళ్లారు. వారు ఆదివారం తెల్లవారుజామున ఖమ్మం బయలుదేరారు. ఈ క్రమంలో కూసుమంచి మండలం మునిగేపలి సమీపంలోకి రాగానే వారు ప్రయాణిస్తున్న షిఫ్ట్ డిజైర్ కారు బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న సయ్యద్ మోహినిద్దీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో కారులో ప్రయాణిస్తున్న డ్రైవర్ షఫీ మహ్మద్, నూర్జహాన్, హమీద్ ఖాన్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి కారు డ్రైవర్ షఫీ అహ్మద్ అతివేగమే కారణమని వారి కుటుంబ సభ్యుడు ఎంఏ మహమ్మద్ కూసుమంచి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# బొలెరో బోల్తా- వ్యక్తికి తీవ్రగాయాలు



మణుగూరు, (ప్రభాతవార్త), అక్టోబర్ 13 :


మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం వద్ద ఆదివారం బొలెరో వాహనం బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మణుగూరు ఏరియా సింగేణిలో ఆఫ్‌లోడింగ్ పనులు దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తుకు తీవ్రగాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే పెట్రోలింగ్ పోలీసులు గాయపడిన వ్యక్తిని మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

# చెట్టును ఢీకొన్న ద్విచక్ర వాహనం... ఇద్దరు మృతి

కరకగూడెం,(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని మద్దెలగూడెం డబుల్ బెడ్‌రూమ్స్ సమీపంలో మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మృతులు మడకం భద్రు(60) హిమ్మాదేవ (27)స్థానిక ఎస్సై ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం మాదనగూడెం గ్రామానికి చెందిన మడకం భద్రు, దంతెవాడ జిల్లా పరకాడి గ్రామానికి చెందిన హిమ్మాదేవ శనివారం ద్విచక్రవాహనంపై రేగళ్ల గ్రామం నుండి వీరాపురం క్రాస్‌రోడ్డు వైపు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు..




## అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇల్లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలంలోని అశోక్‌నగర్ కాలనీలో మంటలు చెలరేగి ఒక ఇల్లు దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. రామయమ్మకు చెందిన ఇల్లు పండుగ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇంట్లో దీపారాధన చేసింది. అనంతరం బయటకు రాగా ఇంట్లో నుంచి పొగలు రావడానికి గమనించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయసాగగా మంటలు అదుపులోకి రాలేదు. సమాచారం అందుకు అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి వచ్చి మంటలను అదుపు చేశారు. కానీ అప్పటికే ఇల్లు మొత్తం దగ్ధం అయింది. ఇంటిలో విలువైన సామాగ్రి కూడా అగ్నికి ఆహుతు అయ్యాయి.

## సాయి మందిరంలో ఘనంగా పుణ్యతిథి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీసాయిబాబా వారి మందిరంలో విజయదశమి రోజున శ్రీషిరిడి సాయిబాబా వారికి పుణ్యతిథి (బాబా వారు సమాధి చెందిన రోజు)ను పురస్కరించుకుని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణాభరణాలు ధరింపజేసి హారతి పాడారు. అదేవిధంగా పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు బాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం చిత్తజల్లు నాగ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నదానం జరిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల సుబ్రహ్మణ్యం, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, అబ్బినేని శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

భద్రాచలం, ప్రభాతవార్త:



సోమవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10:30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ మోటార్ల కొరకు ధరఖాస్తులు స్వీకరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జలగం వెంగళరావు స్మారక చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో సాగునీటి వసతులు ఉండి విద్యుత్ మోటార్ సౌకర్యం కొరకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రైతుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చిన్నబండిరేవు గ్రామంలో సాగి శ్రీనివాసరాజు గృహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు జలగం కుటుంబసభ్యులను కలిసి ధరఖాస్తులు అందవచ్చునని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

-సీపీయం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గౌరవరం గ్రామ శాఖ మహాసభ మడకం నారాయణ అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత ఆ పార్టీ నాయకుడు మడకం ఆదయ్య, సీపీయం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన గ్రామశాఖ మహాసభలో యలమంచి వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ... ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం అందక ఆదివాసీల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని, అభివృద్ధి సాధించామని చెప్పున్న పాలకులు ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని అన్నారు. ఇద్దరు వైద్యులు ఉండాల్సిన దుమ్ముగూడెం పీహెచ్‌సీలో ఒక్కరే వైద్యుడు ఉండడం వల్ల ఏజెన్సీ వాసులకు సరైన వైద్యం అందడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఉయిక సమ్మక్క, ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటే ప్రాణాలు కోల్పోయేదే కాదని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని, దుమ్ముగూడెంలో పార్టీకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మర్మం చంద్రయ్య, గోవర్ధన్, రమేష్, గోపాల్, కణితి లలిత, సోందె రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఆదివాసీ విద్యార్థులను పరామర్శించిన పాయం సత్యనారాయణ

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలం గన్నవరం గ్రామంలో శనివారం జరిగిన బతుకమ్మ నిమగ్న వేడుకల్లో మృతి చెందిన ఆదివాసి యువకులు గట్టుపల్లి జంపయ్య, సోయం మహేందర్ విద్యార్థి వారి యొక్క మృతి పట్ల స్మశాన వాటికల్లో సంతాపం వ్యక్తం చేసి జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ పాల్గొని నివాళులర్పించారు. ఈ ఆదివాసి యువకుల మృతికి ప్రధాన కారణం అయిన సంబంధిత రెవెన్యూ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ సెక్రెటరీ ముఖ్య బాధ్యులుగా ఉన్నారని, వారిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ముఖ్యంగా ఏజెన్సీలో ఆదివాసులకు ఏజెంట్‌గా పనిచేస్తున్న ఐటీడీఏ పీవో ఈ బతుకమ్మ వేడుకల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంపీడీవో, ఎంఆర్ఓ పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకొని మృతి చెందిన రెండు కుటుంబాల ఆదివాసీలకు తగు న్యాయం చేయాలని, లేనిచో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో సీనియర్ లాయర్ పర్శిక సోమరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనంలో విషాదం

చర్ల ప్రభాతవార్త:



తాలి పేరు నదిలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తూ ప్రమాదవశాత్తు పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. మండలంలోని గన్నవరం గ్రామానికి చెందిన గట్టుపల్లి జంపయ్య సోయం మహేందర్ గ్రామస్తులతో కలిపి తాలిపేరు నదికి బతుకమ్మలను నిమజ్జనానికి వచ్చారు. అర్ధరాత్రి తాలిపేరు నదిలో బతుకమ్మ నిమజ్జనం చేస్తూ లోతు చూసుకోకుండా ముందుకు వెళ్లడంతో ప్రమాదం జరిగింది. పండగపూట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గల్లంతు అవ్వడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. గజ ఈతగాళ్ల సాయంతో ఆ ఇద్దరు నదిలో నుండి వెలికి తీశారు. వైద్యశాలకు అప్పటికే వారిరువురూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## 10వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలి

సారపాక ప్రభాతవార్త:



సీపీఎం పార్టీ శాఖ సమావేశం సారపాక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. కార్మికుల తరుపున ఐటీసీ పీఎస్పీడీ మేనేజ్మెంట్‌కు కాంట్రాక్టు కార్మికులకు ప్రతినెల 10వ తారీకు లోపు వేతనాలు ఇవ్వాలని సీపీఎం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ దృష్టికి గతంలో తీసుకెళ్లడం, కరపత్రాలు పంచటం జరిగిందని, అక్టోబర్ నెలలో పదో తారీకు లోపు వేతనాలు వేసే విధంగా చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారని, అదేవిధంగా ఈనెల అక్టోబర్ 10వ తేదీన కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు మేనేజ్మెంట్ వేయించడం వల్ల మేనేజ్మెంట్‌కు సీపీఎం పార్టీ మండల కమిటీ కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వేతనాలు కాంట్రాక్టు ద్వారా వేయించడం వల్ల ఐటీసీ మేనేజ్మెంట్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రైకే అప్పారావు, శ్రీనివాస్, కందుకూరి నాగేశ్వరావు, సిహెచ్.రమణయ్య, ఆదూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసోమేశ్వర ఆలయంలో పూర్ణాహుతి

- శమీపూజతో ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

పాలకుర్తి, అక్టోబరు 13 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో చండికా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకుని జమ్మిచెట్టుకు శమీపూజ మహాపూర్ణాహుతితో ఉత్సవాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవిల్లాస్ కాలనీలో ఘనంగా చండీ హోమం

జనగామ టౌన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీవిల్లాస్ కాలనీలో చండీహోమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జనగామ శ్రీవిల్లాస్ కాలనీలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద చండీహోమం పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయ్యగార్ల నేతృత్వంలో జరిగిన హోమ పూజ కార్యక్రమంలో పలువురు కాలనీవాసులు హాజరై చండీహోమంలో దంపతులతోపాటు కూర్చొని నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటీల్లో బంగారు పథకం సాధించిన పృథ్వీరాజ్

రఘునాథపల్లి, అక్టోబరు 13 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామానికిచెందిన తాళ్లపల్లి పృథ్వీరాజ్ హ్యాండ్‌బాల్‌పోటీలో పాల్గొని బంగారు పథకం సాధించినట్లు పీఈటీ సత్రం హరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తొర్రూరులో ఈనెల 9,10,11తేదీల్లో నిర్వహించిన 53వ పురుషుల సీనియర్స్ హ్యాండ్‌బాల్ అంతర్‌జిల్లా పోటీల్లో వరంగల్ టీంలో పృథ్వీరాజ్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకం సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన పృథ్వీని గ్రామస్తులు అభినందించారు.

## కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త :



జనగామ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని తన నివాసంలోని దసరా శుభాకాంక్షలు తెలిపి జమ్మి పెట్టారు. బచ్చన్నపేట సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన గౌడ్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, పెద్ద చిట్టి మోహన్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు కంటెం కరుణాకర్ పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ సానుభూతిపరురాలు ఉమాదేవి అకాల మృతి



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
సీపీఎం పార్టీ సానుభూతి పరురాలు డి.ఉమాదేవి శనివారం సాయంత్రం అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మృతి వార్త వినగానే సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్, సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబా, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల చైర్మన్ గొల్లపూడి జగదీష్, అర్జున్, విద్యాసంస్థల చైర్మన్ ఎంవీ చౌదరి, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు మేక ఈశ్వరయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సీపీఎం పట్టణ కార్యదర్శి బాలరాజు, భూక్యా రమేష్, ఉద్దనపల్లి నాగేశ్వరరావు, ప్రసాద్, మన్నెం జవహర్‌రెడ్డిలు నివాళులర్పించారు.

## దేవీనవరాత్రుల సందర్భంగా అన్నదానం



రుద్రంపూర్, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
ఏరియాలోని రామవరం విఠల్ నగర్‌లో దబిడి గురుమూర్తి, గుడి కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టూటౌన్ సీఐ రమేష్‌కుమార్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారపు కొమరయ్య, జానీ, సత్యరాజ్, భీముడు, కవిరాజ్, సమ్మిరెడ్డి, రమేష్, రాజేష్, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రుణ వేదింపులకు వ్యక్తి బలి

### - భార్యను బండబూతులు తిట్టిన వైనం

### - రుణ కిస్తీలు చెల్లించలేక ఆత్మహత్య

### - బస్సుదిగి పరిగెడుతూ కాలువలో మృతి

క్రైం ఖమ్మం అక్టోబర్ 13, (ప్రభాతవార్త :
ప్రైవేటు రుణ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకు మితిమీరాయి తీసుకున్న రుణం సకాలంలో చెల్లించే స్తోమత లేకపోవడంతో రుణ కిస్తీలు చెల్లించలేక ఆత్మహత్య ఓ వ్యక్తి బలైయ్యాడు ఖమ్మం జిల్లా వైరా స్పందన ఓ ప్రైవేటు సంస్థలో రుణం తీసుకొని వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి వుంది. ప్రతినెల రూ.5 వేలు మరో కిస్తీ కింద రూ.2650 బకాయి ఈ నెలలో చెల్లించాల్సి వుంది. వైరాకు చెందిన తాటికొండ వెంకటనారాయణ సకాలంలో డబ్బులు లేకపోవడంతో ఆలస్యం అయినందువల్ల ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఖానాపురం పోలీస్ స్టేషన్లో ఆదివారం ఈ మేరకు భార్య లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా వున్నాయి. వైరా నుండి ఖమ్మం చేరుకున్న వెంకటనారాయణ ఖమ్మం నుండి వైరా రోడ్‌లోని ఎస్ఆర్ గార్డెన్ దగ్గర సాగర్ ప్రధాన కాల్వలో పడి మృతి చెందాడు. ఒక్కసారిగా బస్సు దిగి పరుగెడుతూ వెళ్లి సాగర్ కాల్వలో కన్నుమూశాడు. బాధితులు గోపితో పాటు మరో అయిదుగురు వ్యక్తులు మృతుని భార్యను ఇష్టం వచ్చినట్లుగా బండబూతులు తిట్టిన క్రమంలో తాను వైరా చేరుకొని డబ్బులు కడతామని ఎంతచెప్పినా వినకుండా తన భర్తను వెంబడించి భయపెట్టి ఆత్మహత్యకు కారకులయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంకటనారాయణ అనే వ్యక్తి తనికెళ్ల లాకుల వద్ద మృతదేహం లభ్యంకావడంతో శవపంచనామ నిర్వహించి అతని రక్తసంబంధీకులకు అప్పగించారు. ఈ మేరకు వెంకటనారాయణని వేదించి మృతికి కారకులైన వారిపై ఖానాపురం హవేలీ పోలీసులు యఫ్ఐఆర్ చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## మతసామరస్యాన్ని చాటిన నవరాత్రి ఉత్సవాలు

### - ఉత్సవాల నిర్వహణలో యువకుల పాత్ర అభినందనీయం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



చుంచుపల్లి, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో, బతుకమ్మ ఆటపాటలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపటమే కాకుండా మత సామరస్యాన్ని చాటి చెప్పాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. నవరాత్రి ఉత్సవాలు



ముగిసిన సందర్భంగా విద్యానగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని సాబీర్‌పాషా ప్రారంభించారు. తొలుత దుర్గాదేవి విగ్రహాన్ని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్సవాల నిర్వహణలో యువత పాత్ర కీలకంగా నిలిచిందని, మంటపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిరంతరం శ్రమించి ప్రజలకు ఒకే తాటిపైకి తెచ్చారని అన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచేందుకు తమవంతు కృషి చేశారన్నారు. ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచేందుకు తమవంతు కృషి చేశారన్నారు. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు, సూచనల మేరకు మున్సిపల్, పంచాయతీ శాఖలు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, పోలిన శ్రీను, పీపీ రాధాకృష్ణ, నగేష్, వాసిరెడ్డి ప్రసాద్, రామారావు, కృష్ణమోహన్, చావా శ్రీను, అమర్‌నాథ్, భాగం మాధవరావు, నేరెళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

## అమ్మవారి మంటపంలో అన్నదానం



పాల్వంచ టౌన్, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
పాల్వంచ మార్కెట్ ఏరియాలోని గాంధీ విగ్రహం వద్ద ఉన్న అమ్మవారిని నవరాత్రులు మహోత్సవాల్లో భాగంగా అన్నప్రసాదం చేసి అమ్మవారికి సంబంధించిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లడ్డు ప్రసాదం, కలశం, అమ్మవారి ధరించిన పట్టు వస్త్రాలు, భక్తుల సౌకర్యార్థం వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్‌కి కమిటీ సభ్యులు



సన్మానించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, సంపత్‌కుమార్ మంత్రి, దోమల కిషోర్, జయకర్ రెడ్డి, శివ సాంబమూర్తి, ఆదెపు నాగరాజు, లింగా రమేష్, కొప్పరపు వీరబాబు, వంకధార ఇందిరా, మల్లేశ్వరి శంకరమ్మ, కొప్పరపు నగేష్‌లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
విజయదశమి సందర్భంగా శ్రీనగర్ కాలనీ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి స్వర్గీయ బత్తుల సరోజిని జ్ఞాపకార్థం రామచంద్ర కాలేజీ పూర్వ ప్రిన్సిపాల్, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీనగర్ అధ్యక్షుడు బత్తుల కృష్ణయ్య ఆధ్వర్యంలో పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని, ప్రతీ రోజు ఇంటింటికి తిరుగుతూ చెత్తని సేకరిస్తూ మురుగునీటి కాలువని శుభ్రపరుస్తూ ప్రజల ఆరోగ్యం కాపాడటంలో ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు., ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్లూరి వెంకటేశ్వర్లరావు, లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచందర్‌రావు, లగడపాటి రమేష్‌చంద్, వట్టికొండ సాంబశివరావు, శివ, వీరభద్రం, డాక్టర్ రామారావు, రామచంద్ర కాలేజీ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, నూకల ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కల్లోజి శ్రీనివాస్‌కు మాతృవియోగం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
సీనియర్ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే 143 యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్‌కు మాతృవియోగం జరిగింది. శ్రీనివాస్ తల్లి జయమ్మ కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్ను మూశారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, శ్రీనివాస్ సన్నిహితులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వగ్రామం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలోని ఆయన స్వగృహంలోఒ జయమ్మ భౌతికకాయాన్ని సందర్శించారు. పార్థీవదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయకులు కోనేరు చిన్నిర్ర, నాగ సీతారాములు, సాబీర్‌పాషా, బిక్కసాని నాగేశ్వరరావు, తూము చౌదరి, గుండ్ల నరసయ్య, మండె వీరహన్మంతరావు, ట్రాఫిక్ ఎస్సై నరేష్,ప్రముఖులు,జర్నలిస్టులు నివాళులర్పించారు.

## జర్నలిస్టు సంఘం నేతకు మాతృవియోగం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 13 - (ప్రభాతవార్త):
జిల్లా టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు కల్లోజి శ్రీనివాస్ తల్లి కల్లోజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు.



మృతదేహాన్ని వారి స్వగృహం హేమచంద్రా పురంకు కుటుంబ సభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతి పట్ల సంతాపాన్ని, కుటుంబ, సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట చంద్రగిరి శ్రీనివాసరావు, గెద్దాదు నగేష్, నేరెళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# నెరవేరిన కిష్టారం బాధితుల కల

## - ఎన్నికల హామీ.. దసరా నాడు విజయం

## - గృహాలకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:**

సింగరేని బాంబ్ బ్లాస్టింగ్ వల్ల పదేళ్ల నుంచి తమ ఇళ్లు దెబ్బతింటున్నాయని తాము పడరాని పాట్లు పడుతున్నామని గత పాలకులు కానీ, సింగరేణి అధికారులు కానీ తమని పట్టించుకోవడం లేదని కిష్టారం గ్రామం ఎస్సీ , బీసీ కాలనీ వాసులు గోడు ఎట్టకేలకు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్‌ల కృషి పట్టుదలతో విజయదశమి రోజున గృహాలకు శంకుస్థాపన చేయడంతో పై కాలనీ బాధితుల కల నెరవేరినట్లైంది. ఎన్నికల సమయంలో వారికి హామీ ఇవ్వడంతో అసెంబ్లీలో అడుగుపెట్టిన తొలి నాడే సమావేశంలో ఎమ్మెల్యే రాగమయినపై కాలనీ వాసులు బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ నాటి నుంచి సింగరేణి బాంబు బ్లాస్టింగ్‌ల వల్ల పై రెండు కాలనీ వాసులే కాకుండా వెంగళరావు నగర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ రేజర్ల తదితర గ్రామాల వారు పడే బాధలను సింగరేణి యాజమాన్యం, కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. పలుమార్లు విన్నవించారు. ఇటీవల వారం రోజులు పాటు కురిసిన వర్షాలకు కిష్టారం ఎస్సీ, బీసీ కాలనీలోని ఇల్లు బీటలువ ఆరి స్లాబులు పెచ్చులో లేచాయి. కొన్ని కూలిపోవడం జరిగింది. ఆ సేమయంలో మనుషులు ఎవరు లేకపోవడంతో ప్రాణహాని తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. కూలిన ఇళ్లను ఇటీవల ఖమ్మం కలెక్టర్ ముజుముల్ ఖాన్ సింగరేణి అధికారులతో కలిసి పరిశీలించారు., దాదాపు 160 ఇళ్లకు పైగా దెబ్బతిన్నాయని బాధితులు పేర్కొంటున్నారు. పట్టువదలకుండా చెప్పిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే రాగమయి తన భుజాన వేసుకొని బాధితులకు ఇళ్లు ఇప్పించారు., దీంతో తమ పదేళ్ల బాధకు ఎమ్మెల్యే రూపంలో మార్గం దొరికిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం శాలెంరాజు, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సత్తుపల్లిలో ఆర్ఎస్ఎస్ సంఘం ర్యాలీ

**సత్తుపల్లి, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:**

విజయదశమి ఉత్సవంలో భాగంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 99 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా వందవ సంవత్సరంలో అడుగు పెడుతున్న కారణంగా సత్తుపల్లి నగరంలో కన్నుల విందుగా అద్భుతమైన పదసంచల్‌ను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ కార్యకర్తలు నిర్వహించారు. 300 మందికి పైగా ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొని సత్తుపల్లి పురవీధుల్లో పథ్ సంచలన చేయడం జరిగింది. ప్రధాన వక్తగా కావడి రమేష్ మాట్లాడుతూ... ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా దేశంలో ప్రజల్లో దేశబక్తి నింపుతూ ఏ విపత్తు వచ్చినా కానీ ఆర్ఎస్ఎస్ ముందుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తూ దేశ వ్యాప్తంగా పలు సేవ కార్యక్రమాల్ని నిర్వహిస్తూ విపత్తు వచ్చినా స్వయం సేవలుకు ముందుండి సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నగర సంచాలక్ కోరుకొండ వెంకటేశ్వరరావు, ధర్మపూడి రాజేష్, రమేష్, చింతల సుబ్బారావులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో విజయదశమి వేడుకలు

### - పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సత్తుపల్లి, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఏంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో విజయదవమి పండుగ పర్వదినం నాడు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్, విజయకుమార్‌ల ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. పున:ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి దంపతులకు సాదర పూర్వకంగా వేద మంత్రాల నడుమ స్వాతం పలికారు. ప్రసన్నాంజనేయ స్వామి 500 సంవత్సరాల పూర్వ చరిత్ర కలిగిన ఈ స్వామి ఆరు కోరిన కోర్కెలు తీర్చే వారుగా విరాజిల్లుతున్నారు. భక్తులే కాకుండా ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే దగ్గర నుంచి ఎంపీల వరకు ముందుగా ఈ స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమాల్లో ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, తుమ్మల తనయుడు యుగంధర్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ వైస్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఆలయాల్లో షమీపూజలు



**రుద్రంపూర్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:**

రుద్రంపూర్, గౌతంపూర్‌లోని ఆలయాల్లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా షమీ పూజలు చేశారు., ఆలయ కమిటీ అధ్యక్షుడు కృష్ణమరాజు దంపతులు, ఆలయ అర్చకులు అనీల్ శర్మ



ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. భక్తులకు కోసం తగిన ఏర్పాట్లు చేశారు.

## అణగారిన వర్గాల సేనాని సాయిబాబా

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:**



అణగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాదిపతి సాయిబాబా అని, ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఆదివారం ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సాయిబాబాది సాధారణ మృతి కాదని, కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు. 90 శాతం వైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేఉసి ఉపా చట్టం కింద ఏండ్ల తరబడి జైలులో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని, అందువల్లనే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతి చెందారన్నారు.

## ఆర్కేపురంలో ఘనంగా శోభాయాత్ర

**కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ఆర్కేపురం గ్రామంలో కనకదుర్గమ్మ తల్లి శోభయాత్రను ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహిం చారు. ఆభయాంజనేయ స్వామి వారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ముగింపును పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని పురస్కరించుకొని శోభయాత్ర నిర్వహించారు. కనకదుర్గమ్మ తల్లిని ప్రత్యేక వాహనంలో అలంకరించి గ్రామ పురవీధుల్లో డీజె సౌండ్లతో ఊరేగించారు. శోభాయాత్రలో భక్తులు, గ్రామస్తులు, యువతి, యువకులు ఆడుతూ పాడుతూ సందడి చేశారు. భక్తి గీతాలు ఆలపిస్తూ చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. పండుగ వాతావరణంలో నిర్వహించిన శోభయాత్ర అనంతరం నిమజ్జనంకు తీసుకెళ్ళి ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవి మాలధారులు మనోజ్, వాసు, భాస్కర్, వంశీ, సాయి, గణేష్, దేవిలాల్, కృష్ణ, భిక్షం, హరికృష్ణ, అశోక్, గ్రామ పెద్దలు చిగురు నాగేశ్వరావు, ఆంగోత్ రమేష్, సైదులు, మాజీ సర్పంచ్ జర్పుల రామారావు, పోలూరి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పై కౌన్సిలర్లతో సమావేశమైన డిప్యూటీ సీఎం ఇందిరమ్మ కమిటీల కూర్పుపై నాయకులకు సూచనలిచ్చిన భట్టి

*మధిర అక్టోబర్ 13, ప్రభాతవార్త :*

మధిర మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు ఇతర పరిస్థితులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ డ్రైనేజీ కాలువల మరమ్మత్తులకు గురవడం వంటి అంశాలపై పలువురు కౌన్సిలర్లు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలో చెత్త నిర్వహణ కోసం ఉన్న వాహనాలు పూర్తిస్థాయిలో వినియోగించడం లేదని, డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపట్టిన అది అలంకారప్రాయంగానే మారిందని, ఏటి ఒడ్డున రాయపట్నం బ్రిడ్జి సమీపంలో పట్టణంలోని చెత్తను గుట్టలు గుట్టలుగా పోసి తగలబెడుతున్నారని దీనివలన ఆ ప్రాంతం ఒకరి శుభ్రంగా మారడమే కాకుండా చెడువాసనతో ఆ ప్రాంతం రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బందులను కలుగజేస్తున్నదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది చోటామోటా నాయకులు మున్సిపాలిటీ పెత్తనాలను కొనసాగిస్తూ ఉండడం వలన పర్యవేక్షణ లోపంను ప్రశ్నించే వారు లేకపోవడం జరుగుతున్నదని తెలిపారు. పాలకవర్గం ఛైర్‌పర్సన్‌లు చెప్పిన మాట కూడా అధికారులు సిబ్బంది వినే పరిస్థితిలో లేరని, తక్షణమే ప్రతిష్టమైన రీతిలో బాద్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు సిబ్బందిపై పర్యవేక్షణతో పాటు నిర్వహణ విధులపై బాధ్యతాయుతమైన పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని పలువురు కౌన్సిలర్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సత్వర చర్యలు తీసుకునే దిశగా సానుకూలంగా స్పందించారని కౌన్సిలర్లు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేయ తలపెట్టిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి గ్రామ వార్డు స్థాయిల్లో ఇందిరమ్మ కమిటీలను ఎంపిక చేసేందుకుగాను పార్టీ ముఖ్య నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం మధిరలోని క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉన్న నియోజకవర్గ పరిధిలోని, మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య నాయకులతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌తో కలిసి విధివిధానాల మేరకు కమిటీల ఎంపికపై సూచనలతో కూడిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. పారదర్శకమైన రీతిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగాలని ఆయన సూచించినట్లు తెలిసింది. దసరా పండుగను పురస్కరించుకొని మూడు రోజులుగా మధిరలో ఉన్న ఆయన ఆదివారం వివిధ శాఖల అధజకారులతో అభివృద్ధి అంశాలు, సంక్షేమ పథకాల అమలు, లా అండ్ ఆర్డర్ తదితర విషయాలపై సమీక్షను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో ఆత్మీయంగా పలకరింపులు చేసిన ఆయన వారి నుండి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు.

## ఎర్రుపాలెంకు దక్కనున్న మధిర ఏఎంసీ ఛైర్మన్ పదవి ఛైర్మన్‌గా బండారు నరసింహారావు ?

*మధిర అక్టోబర్ 13, ప్రభాతవార్త :*



మధిర నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక నామినేటెడ్ పదవి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈ విడత ఎర్రుపాలెం మండలానికి దక్కనుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఈ పోస్టును భర్తీ చేసేందుకుగాను స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మధిర మండలానికి ఈ పదవికి అవకాశాలు కల్పించిన క్రమంలో పార్టీ విధేయతకు సుదీర్ఘ కాలంగా మండలంలో పార్టీ విస్తరణకకు ప్రభుత్వ పథకాల అమలుకు బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహిస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కూడా పార్టీని కాపాడుకుంటూ వచ్చిన సీనియర్ నాయకుడు బండారు నరసింహారావుకు అవకాశం కల్పించాలని యోచిస్తున్నట్లు సమాచారం. బీసీ సామాజిక వర్గానికి రిజర్వ్ చేయబడిన ఈ నామినేటెడ్ పోస్ట్‌కు మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్‌ను ఎంపిక చేస్తారన్న సమాలోచనలు చర్చోపచర్చలు పార్టీ నాయకుల మధ్య కొంతకాలంగా కొనసాగాయి. అంతిమంగా నిర్ణయం అధినాయకుడిది కావడంతో మార్కెట్ కమిటీ పరిధిలోని ఎర్రుపాలెం మండలానికి ప్రాధాన్యత కల్పించాలని ఆయననిర్ణయించడం జరిగినట్లు తెలిసింది. త్వరలోనే ఈ నిర్ణయంపై అధికారికంగా ప్రకటన వెలువరించే దిశగా డిప్యూటీ సీఎం మార్కెటింగ్ అధికారులకు, వ్యవసాయశాఖ ముఖ్య కమీషనర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.

## పూర్ణారెడ్డి సేవలు ప్రశంసనీయం



*ఎర్రుపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

సొంత నిధులతో పుట్టిన ఊరు కోసం యరమల పూర్ణచంద్రారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మపౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పేర్కొన్నారు. శనివారం



మండల పరిధిలోని భీమవరం గ్రామానికి వచ్చిన మల్లు నందినికి పూర్ణచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేళతాళాలు, గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందిని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డి తన సొంత స్థలాన్ని ఒక్కొక్కరికి మూడు సెంట్ల చొప్పున 8మంది పేదలకు ఇళ్లపట్టాలను మల్లు నందిని చేతులమీదుగా అందజేశారు. నందిని మాట్లాడుతూ గ్రామంలో వర్గవిభేదాలు, ఉద్రిక్తలు ఉంటాయని అలాంటి ఈ గ్రామంలో విజయదశమి రోజు ప్రశాంతంగా గ్రామసులందరికి ఇంత మంచి కార్యక్రమం నిర్వహించటం శుభపరిణామం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, శీలం శ్రీనివాసరెడ్డి, బండారు రామారావు, సాయి, శీలం శారదా, అనుమోలు శ్రీదేవి, గుర్రాల శ్రీనివాసరెడ్డి, యరమల శ్రీనివాసరెడ్డి, శీలం లింగారెడ్డి పాల్గొన్నారు.

## జమలాపురం ఆలయంలో పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి



*ఎర్రుపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు భట్టి విక్రమార్కకు పూర్ణకుం భం తో ఘనస్వాగతం పలికారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీమహాగణపతి, శ్రీఆంజనేయస్వామి, అలివేలు అమ్మవారి ఆలయాలను భట్టి విక్రమార్క దర్శించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో డిప్యూటీ భట్టి విక్రమార్కకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆలయ పండితులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## భక్తి శ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం



*బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని గ్రామ రామాలయంలో సత్యసాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అదే గ్రామానికి చెందిన భక్తులు కోలాటంతో ఆలరించారు. అమ్మవారి సన్నిధిలో దీపాలతో అలంకరించి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించారు. 9 రోజులు ప్రత్యేక పూజల అనంతరం కోలాట నృత్యాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ధర్మకర్త కిలారు రామకోటేశ్వరరావు, పురోహితుడు మేడేపల్లి రామకోటయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రామారావు, యూత్ మండల నాయకులు గౌతమ్, ఉప సర్పంచ్ గుడ్డూరి ఉమ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బెజవాడ మల్లిఖార్జునరావు, సిపిఎం గ్రామశాఖ అధ్యక్షులు గుడ్డూరి వెంకట నర్సయ్య, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి సన్నిధిలో మల్లు నందిని ప్రత్యేక పూజలు



*బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

బోనకల్‌లో దేవీ శరన్నరవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి పూజా కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్య

## -ఇద్దరు ఎస్సైలు, ఒక పార్టీ నాయకుడే కారణమంటూ సూసైడ్ సెల్ఫీ విడుదల
## -కానిస్టేబుల్ సాగర్‌కు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ భూక్య సాగర్ (34) మృతిచెందారు. ఇందుకు సంబంధించి తన చావుకు కారణంగా ఇద్దరు ఎస్సైలు, ఓ పార్టీకు చెందిన నాయకుడు అంటూ ఓ సెల్ఫీ సూసైడ్ వీడియో తీశాడు. గతంలో బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి మాయమైంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు గంజాయి మాయమైన సమయంలో స్టేషన్ అధికారిని విచారించకుండా తనపై నిందవేశారని ఆరోపించారు. ఈ ఘటనలో కీలకంగా అప్పటిలో బూర్గంపహాడ్ ఎస్సైగా విధులు నిర్వహించిన అధికారి, స్థానిక ఓ పార్టీకు చెందిన నాయకుడు కలిసి గంజాయి వ్యాపారం చేశారని, అదేవిధంగా ఆ ఎస్సై బదిలీ అనంతరం కలిసి మరో ఎస్సై ఆ నాయకుడికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో వారంతా తప్పించుకుని కానిస్టేబుల్ అయిన నాపై కేసు నమోదు కావడంతో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. దీంతో మనస్థాపానికి గురైన కానిస్టేబుల్ సాగర్ దసరా పండుగ పూట ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కాగా కుటుంబసభ్యులు అతనిని ఖమ్మంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మృతుడు సాగర్ గ్రామం ఏన్కూరు. భార్య తేజశ్విని, పాప, బాబు ఉన్నారు.

**-కానిస్టేబుల్‌కు న్యాయం జరగాలి**
**-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-మండల కాంగ్రెస్ పార్టీ**

-------------------------

గతంలో బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ భూక్యా సాగర్ శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయానికి పాల్పడిన సంఘటన, ముందు సెల్ఫీ వీడియో ద్వారా విడుదల వీడియా అత్యంత దురదృష్టకరమని మండల ఆదివాసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కణితి కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల సమావేశం మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కణితి కృష్ణ మాట్లాడుతూ .. గిరిజన బిడ్డ అయిన సాగర్‌కు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అన్నారు. గతంలో మండల పోలీసు స్టేషన్‌లో పనిచేసినటువంటి ఇద్దరు ఎస్సైలతో కలిసి బీఆర్ఎస్ పార్టీకు చెందిన ఒక యువ నాయకుడు గంజాయి వ్యాపారాన్ని చేసేవారని సెల్ఫీ వీడియోలో సాగర్ కానిస్టేబుల్ ఆరోపించడం జరిగిందని అన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పట్టుబడ్డ గంజాయి కేసులో అన్యాయంగా కానిస్టేబుల్ సాగర్‌ను ఇరికించారని ఆవేదనతో సాగర్ సెల్ఫీ వీడియో ద్వారా బయట పెట్టడం జరిగిందన్నారు. అలాంటి వాటికి పాల్పడిన అధికారులపై, ఆ యువ నాయకుడిపై ఆయనకు అండదండలు అందిస్తున్నటువంటి ఎవరన్నా వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో గంజాయి విచ్చలవిడిగా రవాణా జరుగుతూ పలు అమాయక యువకులను బలిగొన్న దాఖలాలు అనేకం ఉన్నాయన్నారు. యువకులను చెడు వ్యసనాలకు అలవాటు చేసి డబ్బు సంపాదించడమే పనికట్టుకుని కొందరునాయకులు పనిచేసేవారన్నారు. అక్రమ రవాణా, ఇసుక, గంజాయి లాంటివి మండలంలో ఇష్టారాజ్యంగా నడిపించిన వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గంజాయి రవాణాకు బ్రేకులు వేయలేకపోయారని విమర్శలు ఉన్నాయన్నారు. పురుగులమందు తాగి ఆత్మాహత్యాయత్యానికి పాల్పడిన కానిస్టేబుల్ సాగర్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందుతూ ఆదివారం సాయంత్రం మృతిచెందడం బాధాకరమని అన్నారు. అన్యాయంగా మృతుడు సాగర్ మరణానికి కారకులైన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయులు తాళ్ళూరి చక్రవర్తి, మహమ్మద్‌ఖాన్, బెల్లంకొండ వాసు, కైపు శ్రీనివాసరెడ్డి, ఇంగువ రమేష్, ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, నిమ్మల హరీష్, మంద నాగరాజు, పాల్గొన్నారు.





# భక్తి శ్రద్ధలతో దుర్గామాత నిమజ్జనం

**బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని గ్రామ రామాలయంలో సత్యసాయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అదే గ్రామానికి చెందిన భక్తులు కోలాటంతో ఆలరించారు. అమ్మవారి సన్నిధిలో దీపాలతో అలంకరించి ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించారు. 9 రోజులు ప్రత్యేక పూజల అనంతరం కోలాట నృత్యాల నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ధర్మకర్త కిలారు రామకోటేశ్వరరావు, పురోహితుడు మేడేపల్లి రామకోటయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు రామారావు, యూత్ మండల నాయకులు గౌతమ్, ఉప సర్పంచ్ గుద్దూరి ఉమ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బెజవాడ మల్లికార్జునరావు, సిపిఎం గ్రామశాఖ అధ్యక్షులు గుద్దూరి వెంకట నర్సయ్య, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్గాదేవి సన్నిధిలో మల్లు నందిని ప్రత్యేక పూజలు

**బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త**
బోనకల్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి పూజా కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# కాలుష్యరహిత విద్యుత్ ఉత్పత్తికి కసరత్తు

## వ్యవసాయానికి రూ.73వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
## పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో డిప్యూటి సిఎం మల్లు భటి విక్రమార్క
## పామాయిల్ సాగుకు పుట్టినిల్లు అశ్వారావుపేట: తుమ్మల
## టన్ను పామాయిల్ ధర రూ.20వేలు ఉండేలా దృష్టి

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**
ప్రకృతి వనరులను వినియోగించుకొని కాలుష్యరహితంగా 20వేల మెగావాట్‌ల విద్యుత్ ఉత్పత్తికి కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఫైనాన్స్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని పామాయిల్ కర్మాగారంలో రూ.36.5కోట్ల వ్యయంతో నిర్మించిన 2.5మెగావాట్‌ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మొట్టమొదటి దసరా పండుగ ఇది అని ప్రజ మంచి విజయాలు పొందే విధంగా ప్రభుత్వం తరపున అండగా ఉంటామని అన్నారు. భవిష్యత్‌లో రైతులకు పంటల భీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌లో రూ.73వేల కోట్లు కేటాయించిన ఏకైక రాష్ట్రం తెలంగాణమాత్రమేనని అన్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తికి పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాలను ఎంపిక చేస్తామని వెల్లడించారు.

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పామాయిల్‌కు పుట్టినిల్లు అశ్వారావుపేట అని అన్నారు. నాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టిఆర్ 1986లో పామాయిల్ మొక్క నాటగా నేడు దశ దిశలా వ్యాపించిందని అన్నారు. టన్ను పామాయిల్ ధర రూ.20వేలు ఉండేలా దృష్టి పెడతామని అవసరమైతే రాష్ట్రాల అధినేతలతో కలిసి కేంద్రం దగ్గరకె వెళతామని అన్నారు. అన్నమాట ప్రకారం రైతు భరోసా వచ్చే ఏర్పాటు చేసామని తల తాకట్టు పెట్టి అయినా పంట భీమా పథకం ఇస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఈ సభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపి బలరామ్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, ఆయిల్‌ఫెడ్ అధికారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌లు జంగా రాఘవరెడ్డి, మువ్వా విజయబాబు, ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ భాషా, జిఎం సుధాకర్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాందాస్ నాయక్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, కర్మాగార మేనేజర్‌లు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు బట్టలు దప్పట్లు పంపిణీ

*ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

నగరంలో 48వ డివిజన్‌లో కార్పొరేటర్ గోవిందమ్మ రామారావు వారి కుమారులు డాక్టర్ లక్ష్మణ్, తోట రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సుమారు



100 మంది కార్మికులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ 48వ డివిజన్‌లో వరద ముప్పులో గురైన ఇండ్లలో ఉన్న బురదను చెత్తను తొలగించడంలో మున్సిపాలిటీ కార్మికుల పాత్ర మరవలేనిదని వారు తెలిపారు. వారు చేసిన శ్రమకు ఎంత ఇచ్చినా తక్కువేనని వారు అన్నారు. భవిష్యత్తులో కార్మికులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటామని వారు తెలిపారు. భవిష్యత్తులో ఎఆలంటి అవసరం ఉన్న డివిజన్ ప్రజలకు సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ తోట రమేష్, వంగాల వెంకట్, ఎస్‌కె.బాబా సిహెచ్ కృష్ణ, కృష్ణ నాయక్, పిట్టల ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈశ్వర్ జువెల్లర్స్‌ని ప్రారంభించిన కమర్తపు మురళి దంపతులు

*ఖమ్మం అర్బన్,అక్టోబర్ 13,ప్రభాతవార్త:*

నగరంలో రోటరినగర్‌లోని పెరుమాళ్ల పెట్రోల్‌బంక్ పక్కన ఈశ్వర్



జువెల్లర్స్ షోరూంను తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కార్పొరేటర్ కమర్తపు మురళి దంపతులు, 12వ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమర్తపు మురళి మాట్లాడుతూ ఈశ్వర్ జువెల్లర్స్‌లో వెండి, బంగారు, డైమండ్స్ అభరణములు మంచి నాణ్యత కలిగి కొత్త కొత్త మోడల్స్‌తో ఉన్నాయని అంతేకాక వీరు మంచి స్కీమ్స్ కూడా పెట్టారన్నారు. ఈ సదవకాశాన్ని ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం ప్రొపైటర్ తురికేపల్లి సుజాత, తురికేపల్లి లత, శరబలింగం గుండారపు రమ్య, గూడూరు వరుణ్, మహేష్‌లు పాల్గొన్నారు.





## వైభవంగా అమ్మవారికి శోభాయాత్ర

### -మున్నేరులో అమ్మవారికి నిమజ్జనాలు

*ఖమ్మం కల్చరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:*

నగరంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను 11రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదివారం అమ్మవారికి శోభాయాత్రలను నిర్వహించి వైభవంగా నిమజ్జనం నిర్వహించారు. వాసవీక న్యకాపరమేశ్వరీ, బురహాన్‌పురం, రోటరినగర్, నరసింహస్వామి టెంపుల్ రోడ్డు, రజక వీధి, నాయుడుపేట, జలగం నగర్, ఆర్టీసి కాలనీ, వరంగల్ క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ మార్గ్, కస్బాబజార్, గట్టయ్యసెంటర్, బస్ డిపో రోడ్డు, సారధినగర్ తదితర బజార్‌లలో శోభీయమానంగా మండపాలు నిర్వహించి దేవికి వివిధ అలంకరణలతో ప్రత్యేక పూజలు జరిపారు. మండపాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. ఆదివారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంక రించి ట్రాక్టర్లపై నగర పురవీధుల్లో మంగళవాయిద్యాలు డిజె సౌండ్స్, కోలాటాలతో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం కాల్వోడ్డు సమీపంలోని మున్నేరు నదిలో కనకదుర్గమ్మకు జై అంటూ నగరంలోని అమ్మవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ కమిటీ మేళ్ళచెరువు వెంకటేశ్వర్‌రావు, కొప్ప నరేష్‌కుమార్, లక్ష్మి, జంగాల గోవర్ధన్‌రావు, శివకాత్సా యని, బోనగిరి వెంక టేశ్వర్లు, పుల్లఖండం బ్రహ్మానంద శ్రీరాములు, దేవిశెట్టి అశోక్‌కు మార్, కృష్ణ, జూలకంటి సతీష్‌కుమార్, నాళ్ళ శ ంకర్‌రావు, పసుమర్తి నాగేశ్వం రావు, శ్రీమాతా కనకదుర్గ నాగలింగేశ్వరస్వామి, సాయిమందిరం ధర్మకర్త ఏపూరి దేవమణి, నాగయ్య, స్తంభాద్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు యానాలి సాంబశివరెడ్డి, ఉపాధ్యక్షులు మంటిపల్లి ఉపేందర్‌యాదవ్, వెంకట్‌యాదవ్, కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, శ్రీదేవి నవరాత్రోత్సవ కమిటీ సభ్యులు కల్వకుంట్ల లోకేశ్వరరావు, అత్మకూరి రామా రావు, వెచ్చా భాస్కర్‌రావు, అర్వపల్లి అశోక్‌కుమార్, ఇట ఎన్.వెంక ట్రావు, తోటకూరి వెంకటేశ్వర్లు, పి.సాయిలలిత్ పాల్గొన్నారు.





## జిమ్‌సెంటర్‌ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

*ఖమ్మం అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

నగరంలోని గొల్లగూడెం రోడ్‌లో ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ హేవన్ జిమ్ సెంటర్‌ను డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్‌లతో కలిసి ఎస్‌బిఐటి ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జిమ్ సెంటర్ శారీరక దారుద్యంతో మానసిక దారుద్యం అనుసందానంగా ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ శారీరక దారుద్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిమ్ సెంటర్ ద్వారా ఆరోగ్యం పెంచుకోవాలని సూచించారు. ఈ జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల పరికరాలు మన శరీరంలోని అణువణువును కదిలింపచేసి ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు. జిమ్ సెంటర్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు గుండాల అఖిల్ మాట్లాడుతూ ఈ సెంటర్‌లో వ్యక్తిగత శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలిపారు.



# ఇందిరా డెయిరీని చాలా పకడ్బందీగా నిర్వహిస్తాం

## ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందేవిధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*ఎర్రుపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:*

మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెంలో విజయదశమి రోజున మొదటిపెట్టిన ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు విజయవంతమైందని, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో పాలశీతలీకరణ కేంద్రం, ఇందిరా డెయిరీ యూనిట్‌ను భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొత్తం మహిళలతో నిర్వహించే ఇందిరా మహిళా డెయిరీ పరిశ్రమను సందర్శించటానికి దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు క్యూకడతారన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటుతో మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులను వ్యాపారవేత్తలుగా ప్రజాప్రభుత్వం తయారుచేయబోతుందన్నారు. మహిళలతో కోపరేటివ్ సొసైటీని ఏర్పాటుచేసి ఇందిరా మహిళా డెయిరీని చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పాల ఉత్పత్తి, పాలసేకరణ, పాల అమ్మకాల ద్వారా వచ్చే ప్రతి పైసా మహిళా సభ్యులకే చెందేవిధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశామన్నారు. పాల ఉత్పత్తి చేయడానికి నియోజకవర్గంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యతలకు ప్రభుత్వం రెండు గేదెలను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. మండలంలో ఉన్న నిరుద్యోగులను ఎంపిక చేసుకొని వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇప్పించి గేదెలకు కావల్సిన ఎండు, పచ్చిగడ్డి దాణాను ఇంటింటికి సరఫరా చేయిస్తామన్నారు. పశువులకు కావల్సిన మందులను పంపిణీ చేయడంతోపాటు అత్యవసర సమయాల్లో పశువులకు వైద్యసేవలందించేందుకు ప్రతి మండలంలో అంబులెన్స్‌లను ఏర్పాటుచేస్తామని తెలిపారు. ప్రతి గేదెకు హెల్త్‌కార్డు ఏర్పాటుచేయించి సక్రమంగా వైద్యం అందేవిధంగా చర్యలు చేపడతామన్నారు. ధృడసంకల్పంతో మీరందరూ సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్టు విజయాన్ని ఎవరూ ఆపలేరని, విజయం మీకే చెందుతుందని ఈ డెయిరీ ఏర్పాటు ద్వారా మీ కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిగా ఉన్నతంగా ఎదగడానికి దోహదపడుతుందని, మీ పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్‌ను మీరే అందించవచ్చునని చెప్పారు. ఉమ్మడి ఏపీలో డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు 2010లో ఈ ప్రాజెక్టు గురించి తాను ఆలోచన చేశానని, 2011-12వ సంవత్సరంలోఈ ప్రాజెక్టును ప్రజల ముందుకు తీసుకువచ్చానని, గుజరాత్ రాష్ట్రంలోని అమూల్, ముల్కనూర్ డెయిరీ పరిశ్రమలకు నియోజకవర్గం నుంచి మహిళలను పెద్ద ఎత్తున పంపించి అధ్యయనం చేయించటం జరిగిందన్నారు. మధిర నియోజకవర్గంలో 238గ్రామసంఘాలు, 5884స్వయం సహాయక సంఘాల గ్రూపులు, 61,409మంది సభ్యులుఏదో ఒక వ్యాపారం చేసేవిధంగా వడ్డీలేని రుణాలను ఇచ్చి ఆర్థికంగా నిలబెట్టడానికి ప్రజాప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రతి సంవత్సరం రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని ప్రజాప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఐదు సంవత్సరాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రజాప్రభుత్వం రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేవిధంగా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండారు నర్సింహారావు, నాయకులు అనుమోలు కృష్ణారావు, శీలం శ్రీనివాసరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, మల్లెల లక్ష్మణ్‌రావు, కడియం శ్రీనివాసరావు, మొగిలి అప్పారావు, గూడేటి బాబూరావు, ఐకేపీ సభ్యులు పాల్గొన్నారు.









# అత్యంత ఘనంగా దసరా ఉత్సవం

- పటాకుల మోతలతో హోరెత్తిన భద్రాద్రి స్టేడియం
- ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు
- అద్భుతంగా దసరా ఉత్సవం
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్13 :



మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో



శనివారం రాత్రి దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో దసరా ఉత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. పటాకుల మోతలతో భద్రాద్రి స్టేడియం హోరెత్తింది. రామలీల బాణాసంచా కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకోగా రంగు రంగుల పటాకుల మోతలతో వెలుగులు విరజిమ్మాయి. అందర్ని సాంస్కృతిక కార్యక్రమాలు లరించాయి. ఈ సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ ఏరియాలోని సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులు, అన్నియూనియన్ల ప్రతినిధులు, మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోషియేషన్ వారి సహకారంతో దసరా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత అద్భుంతగా దసరా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ రాఘవరెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి, ఏరియా అధికారులు డి. వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, వీరభద్రరావు, వెంకటరమణారావు, మదన్‌నాయక్, సలగల రమేష్, డాక్టర్ శేషగిరిరావు, సింగు శ్రీనివాసరావు, శ్రీనివాస్, వి. రామేశ్వరరావు, అవినాస్, ఏరియా యూనియన్ల నాయకులు వై. రాంగోపాల్, వి. కృష్ణంరాజు వి. వెంకటరత్నం. మేకల ఈశ్వర్,



సిల్వేర్ గట్టయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, అబ్దుల్ రావూఫ్, టీవీ ఎంవీ ప్రసాద్, హబీబ్, సేవా. లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఆనందోత్సవాలతో దసరా

- అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తులు, ఆయుధ పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్13 :



మణుగూరు మండలంలోని ప్రజలు దసరా పండుగను అత్యంత ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. దీంతో అమ్మవార్ల ఆలయాలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయాల వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ నిర్వహించారు. మండలంలోని మణుగూరు ఏరియా పీవీకాలనీ, బాంబేకాలనీ, ఏరియా ఆస్పత్రి, సమితిసింగారం, అశోక్‌నగర్, ముత్యాలమ్మనగర్, మణుగూరు పట్టణంలో శ్రీకాళీమాత, కనకదుర్గ ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని భక్తులు శమీ, ఆయుధ పూజలు నిర్వహించారు. అన్ని ఆలయాల వద్ద నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్, ఆలయ కమిటీల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గదేవికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



మణుగూరు పీకే-1 ఇంక్లైన్ సెంటర్ శ్రీకనకదుర్గ దేవి శరన్నరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దసరా పండుగ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఎస్సీ అగ్రికల్చర్‌లో గోల్డ్‌మెడల్, పీహెచ్‌డీ ఎంట్రన్స్‌లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకు సాధించిన పసుపులేటి సాహితి, సీపీసీఎల్ చైన్నై పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీ పోటీ పరీక్షల్లో ఆల్‌ఇండియా సెకండ్ ర్యాంకు సాధించి ఉద్యోగం పొందిన నీరుడు సాయికిరణ్‌లను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఉత్సవ కమిటీ సభ్యులు కురం రవి, పాటి ప్రసాద్, కృష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్, రమేష్, వీరన్న, కేశవరావు, నర్సింహారావు, కోటేశ్వరరావు, సతీష్, భిక్షపతి, వేణు, అంజేయులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



మణుగూరు మండల కేంద్రంలోని రామానుజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014-15 విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థు ల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమకు చదువునేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు సాంబశివరావు, పవన్‌కళ్యాణ్, ప్రియాంక, బింధు, రేణుశ్రీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :




ఈనెల 20న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ ప్రచార పోస్టర్‌ను ఆదివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసుదన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మల్సూర్, బి. వెంకటేశ్వర్లు, యాకయ్య, జానయ్య, రాజేందర్, బిక్షం, ఆర్. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రామానుజవరంలో శ్రమదానం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 13 :



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో ఆదివారం మన ఊరు- మన బాధ్యత అని గ్రామ యువత పరిసరాల పరిశుభ్రతకు శ్రీకారం చుట్టి శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరూ కలిసి గ్రామమంలోని రామాలయం వీధిలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాడిస సతీష్, సీతయ్య, తమ్మిశెట్టి సాంబశివరావు, రవి, మదార్, రాజేష్, లక్ష్మణ్, రాములు, అప్పారావు, కల్యాణ్, శేషగిరి, రాజేష్, ఐలేష్, కోటేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటుచేయాలి

అశ్వాపురం,అక్టోబర్13,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.మండలంలో నెల్లిపాక రెవెన్యూ గ్రామం పెద్దదయినందున,గతంలో వీఆర్ఓ వ్యవస్థ వున్నప్పుడు నెల్లిపాక-1, మరియు నెల్లిపాక-2గా ఇద్దరు వీఆర్ఓలు వుండేవాళ్ళని, నెల్లిపాక నాన్ షెడ్యూల్డ్ ప్రాంతమైనందున,ఎక్కువ విస్తీర్ణం కలిగివున్నం దున మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

అశ్వాపురం,అక్టోబర్13,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని కోదండ రామాలయంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రులు పూర్తి చేసుకొని ఆదివారం సాయంత్రం శోభాయాత్ర చేపడుతున్న సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవీ మాత నవరాత్రుల ద్వారా అందరిలో ఐకమత్యం ఏర్పడిందని,దేవీ మాత అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,పొంగులేటి శీనన్న మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో వైభవంగా విజయదశమి వేడుకలు

### పింజరమడుగులో పంచ పాండవుల శోభయాత్ర



**కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ప్రజలు విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా వేడుకలను సాంప్రదాయ బద్దంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మాల ధరించిన యువకులు, భక్తులుగ్రామస్తులు వేడుకల్లో



విరివిగా పాల్గొన్నారు. పింజరమడుగు గ్రామంలో పంచ పాండవుల శోభయాత్రను గ్రామ పురవీధుల్లో నిర్వహించారు. జాస్తిపల్లిలో ఘనంగా అమ్మవారినిఊరేగించారు. ఆనందోత్స హంతో నృత్యాలు చేసి సందడి



చేశారు. రుక్కితండాలో అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించి పూజలు నిర్వహించారు. తాళ్లగూడెం గ్రామంలో బతుకమ్మ ఉత్స వాలలో విజేతలుగా నిలిచిన మహిళలకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు



శెట్టి శ్రీనివాసరావు బహుమతులను ప్రధానం చేశారు. ఆయా కార్యక్రమాలలో మాజీఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఉత్స వ కమిటి సభ్యులు కొరివి మోహన్‌రావు, పరమాత్మచారి, పూజారి వేపకుంట్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లకావత్ భీమా, టి. పుల్ చందర్, ఎల్. నెహ్రు,



త్రేష్‌కుమార్, బాలాజీ, చందులాల్, దినేష్, శెట్టి సంతోష్‌రావు, ముత్యం రామకృష్ణ, అనంతరాములు, కంపసాటి సురేష్, మహిళలు, ఉత్స వ కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్తులుపాల్గొన్నారు. ఆనందోత్స హంతో నృత్యాలు చేసి సందడి చేశారు.

## ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి

### ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్‌గా లక్కినేని



**టేకులపల్లి, ప్రభాతవార్త, ఆక్టోబర్ 13**

రాజకీయ, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని లక్కినేని సురేందర్‌రావు అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో వివిధ రాజకీయ, కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్కినేని సురేందర్‌రావు మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై జేఏసీ ఐక్యంగా ఉద్యమించాలని, మండలంలో జేఏసీ ఏర్పాడడం సంతోషకరమని అన్నారు. కోయగూడెం ఎల్ఎస్ఎన్ ఓబీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. లేకుంటే జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పిలుపునిచ్చారు. ఎల్ఎస్ఎన్ ఓబీ కారికుల సమస్యలపై భవిషత్తులో ఆందోళనలు నిర్వహిస్తామని, ఉన్నతధికారుల దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్తామని అన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ ప్రసాద్, బానోత్ ఊక్లా, ధర్మపురి వీరబ్రహ్మాచారి, బొమ్మెర వరప్రసాద్, చీమల సత్యనారయణ, బీ ఈరు, డీ కృష్ణ, జర్పుల సుందర్, మాలోత్ శివ, కల్తి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

**కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి. సాయికుమార్ సారథ్యంలో పోలీసులు పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆయుధ పూజను కూడా నిర్వహించడం జరిగింది. చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ రోజు పూజలు నిర్వహించడం జరిగింది. పూజారి తాళ్లూరి జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ జడల రవి, రైటర్ కె. ఉపేందర్, కానిస్టేబుళ్లు జి. సీతారాములు, అంజి, రమేష్, పోలీస్ సిబ్బంది ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన దసరా ఉత్సవాలు..

**చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

విజయదశమి ఉత్స వాలను మండల ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. దసరా వేడుకల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్థలాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. ఆయుధాలను జేబుని వాడవాడలా ర్యాలీలు చేపట్టారు. మండల కేంద్రంలోని చింతలపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం



వద్ద వేడుకల అనంతరం సీఐ మల్లేష్ చేతుల మీదుగా రావణాసురున్నీ దహనం చేశారు. దశ ఉత్స వాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసులను మోహరించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ జిల్లా బాధ్యులు బుర్ర సదయ్య, మాజీ సర్పంచ్ పూర్ణచంద్రావు, ఎంపీటీసీలు కటుకూరి పద్మ నరేందర్, దెబ్బేట అనిల్, గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్ శృంగారపు రంగాచారి, చింతల రమేష్, సమ్మయ్య, బుర్ర నరసయ్య, ఆరపల్లి సరసింహారాములు, చిలుముల శ్రీనివాస్, పిట్టల రాజమౌళి, ఆకుల రవీందర్, ఆకుల హరీష్, నేపాలి వేణు సింగ్, గుండా రవీందర్, బుర్ర సాంబయ్య, తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఘనంగా దుర్గ అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర...

### బ్రహ్మంగారి వీధిలో అంగరంగ వైభవంగా వేడుకలు...



**టేకులపల్లి, ప్రభాతావార్త, ఆక్టోబర్ 13:**

దుర్గ శరన్నవరాత్రి1లటేకులపల్లి మండలంలోని బ్రహ్మంగారి వీధి , గొల్యాతండా పంచాయతీ రామాలయం, బోడు, పెగళ్ళపాడు, కోయగూడెం గ్రామాల్లో దేవి నవరాత్రులను శనివారం, ఆదివారం ఘనంగా



నిర్వహించారు. చివరిరోజు చిన్నారులు, మహిళలు నృత్యలను చేస్తూ నిమజ్జన శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. టేకులపల్లి బ్రహ్మంగారి వీధిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, బీఎంఆర్‌జీవీయూత్ ఆధ్వర్యంలో హైడ్రా సాయంతో 20 అడుగుల ఎత్తులో ఉయ్యాల ఊపుతుండగా బాణాసంచాలు కల్చుతూ భుక్తుల కోలహాలం మధ్య కన్నుల పండుగగా శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డీకే సౌండ్స్ తో డాన్స్‌లు చేస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జన వేడుకలను నిర్వహించారు. టేకులపల్లి మండలం కేంద్రంలోని బ్రహ్మంగారి వీధిలోని బీఎంఆర్‌జీవీ యూత్ సభ్యులు రావురి సతీష్, మణికంఠ, గోకుల్ (టీంకు) బ్రహ్మచారి, సునిల్, అనుదీప్, అనిల్, నంవత్, అనిల్, సాంయి పాల్గొన్నారు.



## ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళి...

**టేకులపల్లి, ప్రభాతావార్త, ఆక్టోబర్ 13:**

పౌరహక్కుల నేత, విప్లవ మేధావి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డీ ప్రసాద్ అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దోపిడి వ్యవస్థ నిర్మూలనకై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోరకు, మతోన్మాద పాసిజానికి వ్యతిరేకంగా పోరాడటమే కామ్రేడ్ సాయిబాబాకు నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమౌతమని అన్నారు. ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మృతి భారత విప్లవోద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రాంచందర్, బానత్ వెంకట్రాం, ఎట్టి నరసింహారావు, ధరవత్ వెంకన్న పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



విజయదశమి పండుగ ఉత్సవాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్, ఎస్ఐలు శ్రావణ్ కుమార్, ఎండి షా ఖాన్‌లు ఆయుధాలకు ఆయుధ పూజలు నిర్వహించారు. చెడుపై విజయానికి చిహ్నంగా భావించే దసరా ఉత్సవాలను, కౌరవులపై పాండవుల విజయానికి చిహ్నంగా భావిస్తారు. ఈ సందర్భంగా ఆయుధ పూజా అనంతరం పాండవులు చెడుపై విజయం సాధించారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుళ్ళు, సతీ సమేతంగా హాజరయ్యారు. హోంగార్డ్‌లు, ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ. 32 వేల ఆర్థిక సహాయం

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన మృతుడు బుర్ర మహేష్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు పరామర్శించి ఓదార్చారు. గ్రామస్తులులంతా మహేష్ కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ఉపక్రమించారు. ఈ మేరకు ఆదివారం రూ. 32 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కట్కూరి పద్మ నరేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్ మహమ్మదర్, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, గంగాధరి రాజు, చిలుముల శ్రీనివాస్, బండి రాజు, నేపాలి రాకేష్, శ్రీనివాస్, రాకేష్, శ్రీధర్, లవన్ బాబు, వంశీ, అఖిల్ మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు

*చిట్యాల, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మాజీ స్పీకర్, ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. జడలపేట, మండల కేంద్రంలో జిల్లా నాయకుడు చింతల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన నేతగా రమేష్ అభిమానించారు. నాయకులు పువ్వాటి హరికృష్ణ, జన్నె యుగంధర్, కోడెల రాజమల్లు, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, పిట్టల రాజమౌళి, వేణువంక శ్రీదేవి, చిదిరాల సరోజన, మూసాపురి రవి, కనకం తిరుపతి, నందకుమార్, తాటిపల్లి శ్రీనివాస్, బోళ్ళ చందు, మైదం కరుణ, బొమ్మ శరత్, సంఘ రాజేందర్, బోట్ల రవి, బయాగని గణపతి, ఆనందం, వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మనపల్లి వనమ్మ సమ్మిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బండారి శ్రీనివాస్, బోట్ల రవీందర్, కాట్రేవుల రాజయ్య, దుర్గాప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా దసరా వేడుకలు

### జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు





*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
దసరా పర్వదినాన్ని భక్తులు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకలలో భాగంగా పలువురు వాహన పూజలు ఆలయాల వద్ద నిర్వహించారు. సాయంత్రం ఆలయాల వద్ద జమ్మిచెట్టుకు పూజా కార్యక్రమాలు జరిపారు. ఇదిలా ఉండగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ మహిషాసురమర్ధిని, శ్రీ రాజరాజేశ్వరి దేవి, శ్రీ వారాహీ దేవి అవతారంలో దర్శనమివ్వగా అనేక మంది దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఇదిలా ఉండగా ఆదివారం ఉత్సవాలలో భాగంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదే విధంగా పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను ఆదివారం సాయంత్రం ఘనంగా ఊరేగింపును మేళతాళాలతో, కోలాట నృత్యాలతో నిర్వహించి నిమజ్జనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు.

## కొండరెడ్లకు చీరలు పంపిణీ



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
మండలంలోని నుద్దగోతుల గూడెం కొండరెడ్ల మహిళలకు మండల సీనియర్ నాయకులు బిర్రం వెంకటేశ్వరావు చీరలు పంపిణీ చేయడం జరిగింది. దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని బిర్రం మనుమరాలు హేమశ్రీ, మనవడు జతిన్ చేతుల మీదుగా గ్రామంలో ఉన్న మహిళలకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ మహేశ్వరెడ్డి, బైట ధర్మారావు, చిట్టెమ్మ, రత్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీ అందజేసిన ఎమ్మెల్యే





*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామారుపల్లి గ్రామంలో స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ క్రమంలో జారె మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించి క్రీడాకారుల అభిమానాన్ని పొందినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే యువత గంజాయి, డ్రగ్స్, జూదం వంటి చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా ప్రతిజ్ఞ చేయించారు. చెడుమార్గం ద్వారా అనుకోని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని జరగరానిది జరిగితే మీ కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని జాగ్రత్త వహించాలని సూచించారు. ఖాళీ సమయంలో క్రీడల వైపు దృష్టి సారించాలని తద్వారా శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తమ ప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## శివయ్యకు వెండి నక్షత్ర హారతి బహుకరణ



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,10,ప్రభాతవార్త*
;మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలోని శివయ్యకు ఎంతో పవిత్రమైన విజయదశమి రోజు దమ్మపేట గ్రామానికి చెందిన స్వామివారి భక్తులు పసుమర్తి సత్యనారాయణ,తడికమళ్ళ రామకృష్ణ,సంక నాగభూషణం దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి వెండి నక్షత్ర హారతిని ఆలయ కమిటీకి భక్తుల సమక్షంలో బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ స్వామివారి భక్తులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని పట్వారిగూడెం, పార్కెలగండి, లచ్చాపురం,



రామారుపల్లి బతుకమ్మ సంబరాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో పూజలందుకుంటున్న అమ్మవార్లను జారె దర్శించుకొని



ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో మండపాల వద్ద జరుగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని మహిళలతో ఆడిపాడారు. ఈ క్రమంలో జారె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆయా మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయక మందిరంలో జమ్మి చెట్టుకు పూజలు

వైరా, అక్టోబర్13,(ప్రభాతవార్త): వైరాలోని వరసిద్ధి వినాయక మందిరంలో షిరిడి సాయిబాబా మందిరంలో శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రంలో జమ్మి చెట్టుకు భక్తులు విశేషంగా పూజలు చేశారు. నవరాత్రుల్లో దసరాకు చాలా ప్రాముఖ్యత ఉంది జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి ఆకులను బంగారంలా పంచుకున్నారు. ముందుగా జమ్మి చెట్టుకు పూజ చేసి ఆ తర్వాత జమ్మి ఆకులను తెంపుతారు. అనంతరం అర్చకులు రంగుబట్ల ప్రసాద్‌శర్మ, రాము జమ్మి విశిష్టతను తెలియజేశారు. హిందూ సంప్రదాయంలో జమ్మి చెట్టుకు విశిష్టత ఉందని విజయదశమి పండుగ రోజున జమ్మి చెట్టును పూజించడం సాంప్రదాయంగా వస్తుందని పురాణాల్లో జమినమ చెట్టుకు సంబంధమైన చాలా కథలు ఉన్నాయని తెలిపారు. కౌరవులతో పాచికలాడి రాజ్యంతో పాటు అన్ని కోల్పోయి పాండవులు అరణ్యవాసాన్ని ముగించుకున్న అజ్ఞాతవాసానికి వెళ్లే సమయంలో పాండవులు వారు ఆయుధాలను వస్త్రారని జమ్మి చెట్టు మీద దాచి పెట్టారు అనేది కథనంగా ఉందని తెలిపారు. అలాగే అజ్ఞాతవాసం పూర్తవగానే ఆయుధాలను వస్త్రాలను జమ్మి చెట్టు మీద దాటి



పెట్టారని కథనం ఉంది. అలాగే అజ్ఞాతవాసం పూర్తికాగానే ఆయుధాలను వస్త్రాలను క్రిందకు దించి సెమీ వృక్షంగా పిలిచే జమినమ చెట్టును అపరాధిత దేవీరూపంగా పూజించే ఆశీస్సులు పొంది కౌరవులపై వాటితో విజయం సాధించారని తెలిపారు. చెడిపోయి మంచి సాధించిన విజయం విజయదశమి పండుగని లోక కంటకులైన రాక్షసులు సంహరించిన అమ్మవారిని వివిధ రూపాల్లో కొలిచే పండుగ విజయదశమి అర్చకులు తెలిపారు. పాండవులు శ్రీరాముడు ఇలా యుగాలు ఏమైనా విజయాలు సిద్ధించిన రోజు జరుపుకునే పండుగ విజయదశమి పండుగని అటువంటి విజయదశమి పండుగ రోజున దేవత వృక్షమైన పూజించడం సాంప్రదాయంగా వస్తుందని జమ్మి చెట్టు శమీ వృక్షంగా అని అంటారని వారు



తెలిపారు. అనంతరం భక్తులకు వారి గోత్రనామాలతో కూడిన పత్రాలను జమ్మి చెట్టుకు కట్టించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ మాదినేని లక్ష్మణరావు, కోశాధికారి రంగా సత్యనారాయణస్వామి, రంగా వాసవి, మాదినేని దుర్గాప్రసాద్‌స్వామి, మాదినేని సునీత, సభ్యులు మోదుగు లక్ష్మయ్య, రేచర్ల పుల్లయ్య, మాదినేని రాంనారాయణ, నాగమణి, యన్నం నాగేంద్రరావు, మాణిక్యమ్మ, ఏడునూతల బుచ్చిరామారావు, శ్రీదేవి, పులి కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు నాగమణి కి సన్మానం

ముదిగొండ అక్టోబర్ 13, (ప్రభాతవార్త :

గత పది సంవత్సరాలుగా యంపిపియస్ గోకినేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి అక్కడ విద్యార్థుల తల్లిదండ్రుల ,అధికారుల ప్రశంసలు పొంది ప్రస్తుతం యంపిపియస్ పెద్ద వెంకటగిరి పాఠశాలలో పనిచేస్తున్న యస్‌జిటి ఉపాధ్యాయురాలు నాగమణి ని గత నెల ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గోకినేపల్లి నాగమణిని ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ రోజు దసరా పండుగ సందర్భంగా నాగమణిని ముదిగొండ మండలం ముత్తారం గ్రామ సర్పంచ్ తుపాకుల రమాదేవి ,ముదిగొండ పిఏసిఎస్ అధ్యక్షులు తుపాకుల యలగొండ స్వామి ఖమ్మంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు లక్ష్మణరావు దంపతులు పెద్దిజగన్నాథం దంపతులు పాల్గొన్నారు.

## ప్రొఫేసర్ సాయిబాబా మరణం ఉద్యమాలకు తీరని లోటు

### -ప్రజా సంఘాల ఐక్య వేదిక

ప్రభాతవార్త- సుబేదారి:

ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తరని లోటని తెలంగాణ ప్రజాఫ్రంట్ కోకన్వీనర్ బి.రమాదేవి అన్నారు. ఆదివారం హన్మకొండ కాళోజీ జంక్షన్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రొఫేసర్ సాయిబాబా మృతికి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సాయిబాబా మృతికి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి జనగామ కుమారస్వామి అధ్యక్షత వహించగా రమాదేవి మాట్లాడుతూ పీడిత పేద ప్రజల గొంతుకగా పని చేసిన సాయిబాబా ఆకసినమక మరణం ఆ వర్గాలకు తీరని లోటని చెప్పారు. వరంగల్‌లో తెలంగాణ డిక్లరేషన్ సభలో కీలకమైన పాత్రను పోషించారని పేర్కొన్నారు. ప్రజాస్వామిక హక్కుల ఉద్యమంలో సాయిబాబా మేధోపరమైన కృషిని నేటి తరం స్ఫూర్తిని స్వీకరించాలని కోరారు. తొమ్మిది ఏళ్ల జైలు నిర్బంధంలో సాయి ఆరోగ్యం పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా మరణానికి పాలకవర్గాలు బాద్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో, జిల్లా అధ్యక్షులు వెంగళరెడినడ, సదాలక్ష్మి, మహిళా సమాఖ్య నాయకురాలు సదాలక్ష్మి, ప్రజాగాయకుడు గౌరిశెట్టి వెంకన్న, రాచర్ల బాలరాజు, సారంగపాణి, వెంకన్న, దేవదాసు జ్యోతి, రమణి, అబ్దుల్‌అలీమ్, యాకయ్య, అమరేందర్, రాజ్మహ్మద్ రాజేందర్, శాఖమూరి రవి, శ్రీమన్నారాయణ, శంకర్రావుఉ, నర్సన్న, రాజు, రాజయ్య, జ్ఞాన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మధుసూదన చారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చీఫ్‌విప్

ప్రభాతవార్త- బాలసముద్రం:

రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించారు. వారిని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్‌గా చేసిన సేవలు కొనియాడారు. తెలంగాణ ప్రజల గొంతుకను మండలి వేదికగా వారు



బలంగా వినిపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వైభవంగా అమ్మవారి శోభయాత్ర





వైరా, అక్టోబర్13,(ప్రభాతవార్త): వైరా కోదండ రామాలయం షిరిడి సాయి మందిరంలో 9 రోజులు పాటు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్‌శర్మ ఆదిత్య ఆధ్వర్యంలో విశేష పూజలు అందుకున్న దుర్గాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చి గంగమనమ ఒడికి సాగనంపారు. శోభయాత్రగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు హారతులు ఇచ్చి అందంగా ముస్తాబు చేసి ప్రత్యేక వాహనంలో అమ్మవారిని ప్రతిమను ఉంచారు. దారి పొడవునా భక్తి పాటలతో మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి లయబద్ధంగా నృత్యాలు చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. దీంతో వైరా పురవీధుల్లో ఆధ్యాత్మికమక శోభ సంతరించుకుంది. భక్తి భావం వెలివేరిసింది. జై మాత నినాదంతో పట్టణ రోడ్లన్నీ మారుమ్రోగాయి. శోభయాత్రలో ఆలయ చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొదపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శోభయాత్ర అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ శోభయాత్రలో మందిర కోశాధికారి లగడపాటి బోస్, సభ్యులు మిద్దె చిన్న సుబ్బారావు, తల్లపురెడ్డి గోపాల్‌రెడ్డి, నల్లమోతు వెంకటేశ్వరరావు, చిట్యాల పుల్లయ్య, మాదినేని కిషోర్, మాదినేని దుర్గాప్రసాద్, స్వామి, రంగా సత్యనారాయణ స్వామి, రాయల అన్నపూర్ణ, రాయల జగదీష్, రంగా రూప్సి, లోక రమాదేవి, రంగా వాసవి, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర నగర్ కాలనీలో అన్నదానం

కల్లూరు, అక్టోబర్ 13, (ప్రభాతవార్త



కల్లూరు మండల పరిధిలోని కిష్టయ్య బంజర్ గ్రామపంచాయితీలోని శ్రీ శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అమ్మవారి పంచలోహ విగ్రహమును, దసరా నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం దాత, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, కళావతి, కుమార్తె, అల్లుడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింగోజు శివనాథచారి, ఆలయ కమిటీ అధ్యక్షులు తూముల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# మీ ఎమ్మెల్యేతో మాట్లాడి కార్యక్రమం ఏర్పాటు చేసుకోండి

## - మండల నాయకులతో తుమ్మల

*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



మీ ఎమ్మెల్యేతో మాట్లాడి కార్యక్రమం ఏర్పాటు చేసుకోమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తల్లాడ నాయకులను కోరారు. ఆదివారం తల్లాడ మండల నాయకులు మంత్రి స్వగ్రామం గండుగులపల్లి వెళ్ళి గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం ప్రారంభోత్సవానికి రావాలని కోరగా, తాను తప్పకుండా వస్తానని మీ ఎమ్మెల్యేతో మాట్లాడి కార్యక్రమం ఏర్పాటు చేసుకోమని తెలిపారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం గంగదేవిపాడు సొసైటి వైస్ చైర్మన్ డైరెక్టర్‌ను ఎన్నుకోవడం జరిగిందని మంత్రికి చెప్పడంతో ఆయన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, పొట్టేటి వీరారెడ్డి, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, పోట్రు శరత్, గణేశుల రవి, తొండపు ఆంజనేయులు, తూము నరసింహారావు, పోట్రు శ్రీను తదితరులున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు...

ఈ సందర్భంగా తల్లాడ మండల నాయకులు స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్‌ను సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్‌లో కలిసి గంగదేవిపాడు సొసైటీ కార్యాలయం ప్రారంభానికి సమయం కేటాయించాలని కోరగా తేదీ నిర్ణయించమని నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలవగా ఎమ్మెల్యే ద్వారానే ప్రారంభోత్సవ తేదీ ప్రకటించమని కోరడం జరిగిందని వారు ఎమ్మెల్యేకు గుర్తు చేశారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడలో ఘనంగా దుర్గా మాత విగ్రహాల ఊరేగింపు



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

తల్లాడలోని శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా మాత విగ్రహాలను ఊరేగింపు చేయగా ఆలయ నిర్వాహకులు కస్తం రంగారావు, గురుస్వామి మద్ది రామయ్య ఆధ్వర్యంలో విచిత్రవేషధారణలో ఆకట్టుకున్నారు. 6 గంటల నుండి రాత్రి గం. 1.00 వరకు తల్లాడ పురవీధుల్లో విగ్రహాలను ట్రాక్టర్లపై ఊరేగించగా దేవుని వేషధారణతో ఆకట్టుకోగా ముందుగా మహిళలు కోలాట నృత్యాలతో, డప్పు



వాయిద్యాలతో ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి...**

ఈ సందర్భంగా ర్యాలీలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గురుస్వామితో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ప్రజలు పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, షేక్ జమాల్, కటికి కిరణ్, నీలాద్రి ఆలయ కమిటి చైర్మన్ బొడ్డు రామలక్ష్మడు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

## తల్లాడలో భట్టి, పొంగులేటిలకు కార్యకర్తల ఘన స్వాగతం



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తల్లాడ నుండి అశ్వారావుపేట వెళుతుండగా రింగు రోడ్డు సమీపంలో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.

## సుమారు 170 గ్రాముల గంజాయి సీజ్

*పెనుబల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

ఎస్ఐ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తూ టేకులపల్లి వైపు వెళుతుండగా ఎన్ఎస్‌పి కెనాల్ కట్టమీద కొంత మందిని గుర్తించి వారిని పట్టుకోవడానికి పోగా అక్కడున్న నలుగురు వ్యక్తులు పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకుని పంచులను పిలిచి పంచనామా నిర్వహించారు. కొప్పుల శివశంకర్, రంగారావు, పొదిలి రాజేష్ అలియాస్ రాజు, ముదురుకోళ్ళ వీరబాబు, గౌర్రాజు హరికృష్ణ అనువారు గత కొంత కాలంగా గంజాయి తాగడానికి అలవాటు పడి రోజు మాదిరిగానే ఆదివారం ఎన్ఎస్‌పి కెనాల్ గట్టు వద్ద గంజాయి తాగుతుండగా వారి వద్ద నుండి సుమారు 170 గ్రాముల గంజాయిని పంచుల సమక్షంలో సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

## శ్రీ కనకదుర్గ ట్రేడర్స్ షాప్‌ను సందర్శించిన దయానంద్

*కల్లూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



పట్టణ పరిధిలోని మెయిన్ రోడ్డులో చిమిరాల సురేష్ నూతన శ్రీ కనకదుర్గ ట్రేడర్స్ షాప్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం సందర్శించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా బోనాల జాతర



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

తల్లాడలోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో బోనాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో కుటుంబ సమేతంగా బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఎవరికి వారు



బోనాలు సమర్పించుకోగా కోట మైసమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ నిర్వాహకులు లగడపాటి నెహ్రూ పర్యవేక్షణలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలి బోనాన్ని జవ్వాజి సుబ్బారావు తనయుడు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల భద్రారెడ్డి, నంబూరి సోదరుడు వేమిశెట్టి నాగన్న, కె.సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పరామర్శ

*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*



స్వాతంత్ర్య సమరయోధురాలు సరికొండ వా న్ ు వా యమ్మను మాజీ మంత్రి జలగం ప్రసాదరావు పరామర్శించారు. ఆమె ఇటీవల అనారోగ్యంతో ఉండటంతో కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే దివంగత సరికొండ పాండురాజుతో ఉన్న సాన్నిహిత్యం ద్వారా కుటుంబ యోగ క్షేమాలను కూడా జలగం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపా రామారావు, వేమిశెట్టి నాగన్న, సరికొండ రమేష్ రాజు, సురేష్ రాజు, నరేష్ రాజు తదితరులున్నారు.

## సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



*తల్లాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూజల్లో పాల్గొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు గెలిచాక బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని వాగ్దానం మేరకు అన్నారుగూడెం రాగా మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలకటం పట్ల ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో కలిసి బతుకమ్మలు ఆడారు.

# నేలకొండపల్లిలో ఘనంగా దసరా ఉత్సవాలు

*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి నందు శనివారం సాయంత్రం దసరా పర్వదినోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయ ం వద్ద వివిద దేవాలయాల ఉత్సవ దేవతామూర్తుల విగ్రహాలతో పారువేట నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీరాజగోపాలస్వామి, శ్రీఉత్తరేశ్వరస్వామి, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయాల ఉత్సవ దేవతామూర్తుల



విగ్రహాలతో పాటు శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం కు చెందిన ఉత్సవ దేవతా విగ్రహమూర్తులను మేళ్ళతాళ్ళాల వాయిద్యాలతో ఊరేగింపుగా పారువేట సాగించేందుకు దేవాదాయశాఖ అధికారులు, వివిద దేవాలయాల అర్చకులు, భక్తులు మండల వ్యవసాయ



కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి మొక్క వద్దకు తీసుకు వెళ్ళి శమీ పూజలు చేసారు. ఈ పారువేట, జమ్మి శమీపూజలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఈ ప్రాంతం జాతరను తలిపించింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్, స్ధానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, దేవాదాయశాఖ ఈవో కే.శ్రీకాంత్, దేవాదాయశాఖ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీకళ్యాణి, స్ధానిక వివిద దేవాలయాల అర్చకులు తూపురాణి మధుసూధనాచార్యులు, ముడుంబై రామానుజాచార్యులు, తాటిపాముల లక్ష్మీనర్సిం హరావు, శివయ్య, సౌమిత్రి రమేష్, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు వంగవేటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, మాజీ



ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మాజీ ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మాజీ ఎంపిపి తీగ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు కొత్తా రమేష్, మైసా శంకర్, మందడపు మురళీకృష్ణ, గుండా బ్రహ్మం, జోగుపర్తి శ్రీనివాసరావు, రాయపూడి శ్రీనివాసరావు, కనపర్తి కోటేశ్వరరావు, చవళం వెంకటేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, చెరుకు రంగయ్య, గోళ్ళ లక్ష్మినారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఆర్.బాబురెడ్డి, కడియాల నరేష్, పలువురు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత నెలనెలా వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా

నిర్వహించిన 22వ నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 151 మందికి వైద్య సేవలు అందించారు. ఇందులో 95 మందికి బిపి, షుగర్, జనరల్ వైద్య సేవలు అందించారు. అలాగే, 8మందికి చెవి, ముక్కు, గొంతు సంభందించిన వైద్య సేవలు అందించారు. అంతేకాక, 48 మందికి శరత్ మాక్సి విజన్ వారిచే కంటి వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో చెవి, ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ గుడిపూడి రాజేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కొల్లి అనుదీప్, జనరల్ వైద్యులు డాక్టర్ హస్నద్‌బాబా రోగులకు వైద్య సేవలను అందించారు. అలాగే, బిపి, షుగర్ రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు



పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రతి నెల రెండవ ఆదివారం షుగర్, బిపి వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. దసరా పండుగ వేడుకల సందర్భం లో కూడా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించామని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండి పుష్పలత, బండారుపల్లి నాగేశ్వరరావు, తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్ధులు రోగులకు ఇతరత్రా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, సభ్యులు, వాలంటీర్‌లు మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, ఎస్‌కే.జమాల్‌పాషా, షేక్.అబ్దుల్, షేక్.అబ్దుల్‌రహీం, పగిడికత్తుల నాగేశ్వరరావు, మార్తి కొండలరావు, వల్లంచెట్ల భాస్కరరావు, డి.సుధాకరరావు, మంకెనపల్లి నర్సింహరావు, దండా సూర్యనారాయణ, దండా సైదారావు, సామాల మల్లిఖార్జునరావు, ధీరావత్ నాగేశ్వరరావు, బొడ్డు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో వైభవంగా శోభాయాత్ర

## అమ్మవారికి పూజలు నిర్వహించిన మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో వివిధ మండపాలలో కొలువై ఉన్న దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి సంబరాలు, ముదిరాజ్ బజార్‌లో దసరా సందర్భంగా పాండవులకు విశేష పూజలు అనంతరం శోభాయాత్రను నిర్వ హిం చారు. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విశేష పూజలో పాల్గొని శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపుతో గ్రామాలలో ప్రశాంత వాతావరణం, పాడి పంటలతో పచ్చగా కళకళ లాడాలని వేడుకున్నారు. ఉత్సవాలను



ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించిన ఉత్సవ కమిటి సభ్యులను ఆయన అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, డేరం గుల తిరపయ్య, మంజుల వెంకన్న, గంటా శ్రీను, బోడ గణేష్, ధారావత్ నాగరాజు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య, పోతన బోయిన ఉపేందర్, కొమ్ము నాగేశ్వరరావు, కొమ్మినేని



అప్పారావు, బండి లక్ష్మినర్సు, బండి ఎల్లయ్య, బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను, బొమ్మగాని పిచ్చయ్య, అరవ లాలకృష్ణ. తురక హరిబాబు, రాయల నాగశంకర్, రాయల రాఘవ య్య, బత్తుల ఉపేందర్, నంతుల శ్రీను, బదావత్ నాగరాజు, బానోత్ ముత్తయ్య, గుగులోత్ ఉపేందర్, బానోత్ సీతారాములు, ఉత్సవ కమిటి సభ్యులు, మాలధారులు, భక్తులు, పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# ఎట్టకేలకు దసరాకు వెలుగులు నింపిన 'హైమాస్ట్ లైట్'



*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
ఎట్టకేలకు దసరా పర్వదినోత్సవం ఉత్సవాలను పురస్కరించుకుని నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు శనివారం హైమాస్ట్ లైట్ వెలుగు నింపింది. ఈ విద్యుత్ వెలుగులలో పారువేటకు వెళ్ళి తిరిగి వస్తున్న వివిద దేవాలయాల ఉత్సవ మూర్తుల విగ్రహాలు భక్తులకు కనువిందు చేస్తూ భక్తి పారవశ్యంతో ఆనందాన్ని కల్గించింది. గత ఏడాది పిఎస్సార్ సెంటర్ నందు జరిగిన రోడ్డు విస్తరణ పనులలో ఇక్కడి హైమాస్ట్ లైట్ విద్యుత్ కనక్షన్ కట్ చేసారు. ఆతర్వాత నుంచి ఇక్కడి హైమాస్ట్ లేట్ వెలగలేదు. కాగా, ఈ ఏడాది దసరా ఉత్సవాలకు గ్రామంలోని పిఎస్సార్ సెంటర్ లోని హైమాస్ట్ లైట్‌కు విద్యుత్ కనక్షన్ ఇచ్చి వెలుగులు నింపాలని గ్రామంకు చెందిన పలువురు ప్రముఖులు వత్తిడి తేవడంతో స్ధానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు విద్యుత్ ఏఈ కే.రామరావుతో సంప్రదించడంతో వెంటనే విద్యుత్ కనక్షన్ ఇచ్చారు. దీంతో హైమాస్ట్ లైట్ వెలుగులతో నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ విద్యుత్ వెలుగులతో కాంతిమయంగా మారింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావును, స్ధానిక విద్యుత్ ఏఈ కే.రామారావును, సిబ్బందిని గ్రామస్తులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం



*నేలకొండపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:*
బోదులబండ గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 1993-1998 సంవత్సరంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు కల్సి చదివిన అప్పటి పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమేళనం ఆదివారం ఆపాఠశాల అవరణలో ఘనంగా నిర్వహించారు. దాదాపు 25 ఏళ్ళ తర్వాత అప్పటి పూర్వ విద్యార్ధులు 40మంది ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఒకరినోకరు కరచాలనం చేసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను పరస్పరం గుర్తు చేసుకున్నారు. మందుగా తమతో పాటు పాఠశాలలో చదువుకుని వివిద కారణాల వలన మృతి చెందిన విద్యార్ధులకు వారు మౌనం పాటించి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో అప్పటి పూర్వ విద్యార్ధులు డాక్టర్ అనంతు నవీన్, జర్నలిస్టు తుమ్మ ఉపేందర్, ఉపాధ్యాయులు వీరభద్రం, గోనె వెంకటేశ్వర్లు, పరకాల శ్రీనివాస్, కలకోట నవీన్, వీసం ఉమా, స్వప్న, చం ద్రకళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆటపాటలతో వారు సందడి చేస్తూ ఆనందం వ్యక్తం చేసారు.

# పేదల సంక్షేమం కాంగ్రెస్ విధానం..

## త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు.. దసరా వేడుకల్లో ఎమ్మెల్యే కోరం

*ఇల్లెందు, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. పట్టణంలోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ నందు మున్సిపల్ పాలక వర్గం ఆధ్వర్యంలో శనివారం వేలాది మంది ప్రజల మధ్య దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబుబాబాద్ ఎంపి బలరాం నాయక్‌లు మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో అత్యధిక మెజార్టీతో గెలిచామని, జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు త్వరలోనే అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలకు అమ్మవారి ఆశీస్సులుండాలని ప్రార్థించారు. అంతకుముందు జరిగిన సంస్కృతిక, జబర్దస్త్ టీం సభ్యుల కామెడీ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రజల చప్పట్ల మధ్య ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపి బలరాం నాయక్‌లు ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేసి అందరిని అలరించారు. గ్రౌండ్‌లోకి వచ్చిన దేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాష, కమీషనర్ యాదగిరి, డిఎస్‌పి చంద్రబాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, చిట్టిబాబు, బోళ్ల సూర్యం, ఎస్‌కె.జానీ, జాఫర్, చిల్లా శ్రీనివాసరావు, జె.వెంకటేశ్వర్లు, రాకూరి బాబురావు, తాటి భిక్షం, పలువురు సింగరేణి అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.









## విజయదశమి పర్వదినం రైతులు, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*

విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన పాల్వంచ మండలంలోని జగన్నాథపురంలో ఉన్న పెద్దమ్మతల్లికి, సూరారం నర్సమ్మతల్లికి, పాత పాల్వంచలోని మైసమ్మ తల్లి దేవాలయాల్లో పూజలు చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుకొని దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నరసింహారావు, కామాచారీ, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్‌సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్‌లు పాల్గొన్నారు.



## దసరా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 13 - ప్రభాతవార్త:*

దసరా పండుగసందర్భంగా శనివారం రాత్రి జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌లు పాల్గొన్నారు. రైటర్‌బస్తీలో జరిగిన దసరా పండుగ సందర్భంగా జమ్మి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశేష జనవాహినికి ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.



## వైభవంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వైభవంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం



నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## శబరి స్మృతియాత్రకు హాజరుకండి

### -ప్రముఖులకు భద్రాద్రి దేవస్థానం ఈవో ఆహ్వానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆద్వర్యంలో ఈ నెల 17వ తేదీన భద్రాచలం రామాలయంలో నిర్వహించనున్న శబరి స్మృతియాత్ర వేడుకకు హాజరు కావాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావులకు ఆహ్వానపత్రం అందజేశారు. ముందుగా వారి వారి నివాస గృహాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీస్వామి ప్రసాదాన్ని అందజేశారు. శబరి స్మృతి యాత్ర నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆమె వెంట దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాస్‌లు ఉన్నారు.



